ముందుమాట

వ్యక్తి జీవితంలో పాఠశాల విద్య కీలమైనది. పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలు విద్యార్థిని భావిజీవితానికి సిద్ధంచేసేవిగా ఉంటాయి. ఇవి కేవలం విషయ పరిజ్ఞానాన్ని కలిగించేవిగా మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సాంఘిక వికాసాలను కలిగించేవి గా కూడా ఉంటాయి. ఆయా అభ్యసన అనుభవాల ద్వారా పిల్లలు ఎంత వరకు సామర్థ్యాలను సాధించగలుగుతున్నారనే విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టడం పాఠశాల ముఖ్యవిధి. ఇందుకోసం ఉద్దేశించినదే నిరంతర సమగ్ర మూల్యాంకనం. శాస్త్రీయమైన మూల్యాంకన విధానం ద్వారా గుణాత్మకమైన విద్యను అందించడానికి అవకాశం వుంటుంది. అయితే విద్య అంతిమ లక్ష్యం మూల్యాంకనం మాత్రమే కాదు. మూల్యాంకనం అభ్యసనలో ఒక భాగంగా ఉండాలి. మూల్యాంకన ఫలితాలు అటు ఉపాధ్యాయుడిని ఇటు విద్యార్థిని తమకు తాము అంచనా వేసుకోవడానికి, సరిచేసుకోవడానికి తోడ్పడేవిగా ఉంటాయి. ఈ అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పరీక్షా సంస్కరణలను చేపట్టింది జి.ఒ. నెం. 82 తేది 29-10-2015 న విడుదలయిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పరీక్షలు పిల్లల్ని భయం, వ్యాకులతకు గురిచేసేవిగా ఉండకూడదనీ, బట్టీపట్టే విధానానికి స్వస్తిపలికేదిగా ఉండాలనీ, పిల్లలు ఆలోచించి, స్వంతంగా, సృజనాత్మకంగా సమాధానాలు రాసేలా పరీక్షలుండాలనీ సూచించింది.

పిల్లల ప్రగతిని మాపనం చేయడమంటే కేవలం అప్పుడప్పుడు నిర్వహించే రాతపరీక్షలు మాత్రమేకాదు. పిల్లలు పాఠశాలలో విభిన్న సందర్భాలలో అంటే తరగతి గదిలో, గ్రంథాలయంలో, ఆటస్థలంలో, ప్రయోగశాలలో, ఇతర పాఠశాల సాంఘిక కృత్యాలలో ఎలా పాల్గొంటున్నారో కూడా పరిశీలించి వారి ప్రగతిని నమోదుచేయాలి. ఇందుకోసం పాఠశాలలో అంతర్గత మూల్యాంకనం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక పద్ధతులలో వేరు వేరు మాపనులను ఉపయోగించి మదింపు చేయాలి. పిల్లల ప్రగతి మదింపులో నిర్మాణాత్మక మూల్యాంకనం కీలకపాత్ర వహిస్తుంది. ఎందుకంటే కేవలం రాతపరీక్ష ద్వారానే కాకుండా వేరు వేరు మాపనుల ఆధారంగా పిల్లలు నేర్చుకునే విధానాన్ని పరిశీలిస్తారు. అదేవిధంగ రాతపరీక్షలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రశ్నల స్వరూపం, స్వభావంలో గతంలో మాదిరిగా కాకుండా విశ్లేషణాత్మకంగా సమాధానాలు రాసేవిధంగా మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రశ్నలన్నీ విద్యాప్రమాణాల ఆధారంగానే రూపొందుతాయి. అంటే ఫలానా పాఠంలో వ్యాసరూప ప్రశ్నలు వస్తాయి. ఫలానా పాఠంలో స్వల్పసమాధాన ప్రశ్నలు వస్తాయి అని కాకుండా పాఠాలన్నింటికి ప్రాధాన్యత ఉండేలా ప్రశ్నలు రూపొందుతాయి. అదేవిధంగా ప్రశ్నలు బట్టీపట్టడాన్ని నిరోధించడానికి ఒకసారి అడిగిన ప్రశ్నను మళ్ళీ పరీక్షలో అడగకూడదనే నియమాన్ని ప్రవేశపెట్టారు. దీని భావం ఏమిటంటే ఒకసారి అడిగిన ప్రశ్న అదేరూపంలో కాకుండా విద్యా ప్రమాణాన్ని మార్చుకునిగానీ, సమాధాన స్వభావాన్ని మార్చుకొనిగానీ అడుగుతారన్నమాట. దీనికోసం విద్యాప్రమాణాల వారీగా భారత్వ పట్టికలు, మాదిరి ప్రశ్నాపత్రాలు రూపొందించారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు తమ తరగతి బోధనలో అభ్యాసాలు కల్పించాలి. ప్రతిరోజు ప్రతి పాఠంలోనూ పిల్లలతో సొంతంగా సమాదానాలు రాసేలా ప్రయత్నిస్తే పిల్లలు పరీక్షలో అడిగే ప్రశ్నలకు సొంతంగా జవాబులు రాయగలుగుతారు. పిల్లల్ని పరీక్షలకు సిద్ధంచేయడం మాత్రమే కాకుండా పాఠ్యాంశాలను విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయడానికి ప్రాధాన్యతనివ్వాలి. ప్రయోగాలు, క్షేత్రపర్యటనలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రాజెక్టుపనులు మొదలైనవన్నీ అమలు జరగేలా చూడాలి. నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాల రెండింటి మేలుకలయికగా పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయాలి. దీనికోసం ఉద్దేశించిన ఈ పుస్తకం ఉపాధ్యాయులకు చక్కని కరదీపికగా ఉపయోగపడుతుంది. ఇందులో సూచించిన విధంగా విభిన్నరకాల ప్రశ్నలను ఉపాధ్యాయులు సొంతంగా తయారుచేసుకొని రోజువారీ బోధనలో వినియోగించాలి. తద్వారా గుణాత్మకమైన విద్యను అందించగలుగుతామని ఆశిస్తూ....

సంచాలకులు

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ

ఆంధ్రప్రదేశ్

నమూనా ప్రశ్నాపత్రాలు మరియు భారత్వ పట్టికలు

6 నుండి 9 తరగతులు

విషయసూచిక

1.	సైన్స్
2.	గణితం
3.	సాంఘికశాస్త్రం

GENERAL SCIENCE
CLASS: VII
BLUE PRINTS

	L.A.	S.A.	V.S.A.	M.C.Q.	Total
AS 1	2 (8)	1(4)	1 (2)	10(1)	32
AS 2	-	1(4)	1 (2)	2(1)	8
AS 3	1(8)	-	1(2)	2(1)	12
AS 4	-	2(4)	-	4(1)	12
AS 5	1(8)	-	-	-	8
AS 6	-	1 (4)	1(2)	2(1)	8
TOTAL	32	20	8	20	80

CLASS : VIII

	L.A.	S.A.	V.S.A.	M.C.Q.	Total
AS 1	2 × 4 = 8	1 × 2 = 2	1 × 1 = 1	10 × ½ = 5	16
AS 2	-	1 × 2 = 2	1 × 1 = 1	2 × ½ = 1	4
AS 3	1 × 4 = 4	-	1 × 1 = 1	2 × ½ = 1	6
AS 4	-	2 × 2 = 4	-	4 × ½ = 2	6
AS 5	1 × 4 = 4	-	-	Nil	4
AS 6	-	1 × 2 = 2	1 × 1 = 1	2 × ½ = 1	4
TOTAL	16	10	4	10	40

PHYSICAL SCIENCE
CLASS - IX

BLUE PRINT

	Marks Alloted	Eassy type	Short Answer	Very short Answer	M.C.Q.	No. of Questions
AS 1 (40%)	16	2(8) P+C	1(2) P	1(1) C	10(5) 5P+5C	14
AS 2 (10%)	4	-	1(2) C	1(1) P	2(1) 2P	4
AS 3 (15%)	6	-	2(4) P+C	1(1) C	2(1) 2P	5
AS 4 (15%)	6	1(4) P or C	-	-	4(2) 4C	5
AS 5 (10%)	4	1(4) diagram P or C	-	-	-	1
AS 6 (10%)	4	-	1(2) P or C	1(1) P	2(1) 1P+1C	4 4
	40	4(16)	5(10)	4(4)	20(10)	33

సూచన:

1. భారత్వం మారకుండా ప్రశ్నలను విద్యాప్రమాణాల ఆధారంగా మార్చుకునే అవకాశం ఉండును.
2. భౌతిక, రసాయన శాస్త్రాలకు సమాన ప్రాతిపదికలో మార్కులు కేటాయించబడును.
3. అన్ని పాఠ్యాంశాలకు దాదాపు సమానంగా మార్కులు కేటాయించవలెను.

సంగ్రహణాత్మక మదింపు - 3

మాదిరి ప్రశ్నా పత్రం

సామాన్యశాస్త్రం

తరగతి: 7 **సమయం: 2:30 ని.**

విద్యార్థి పేరు: ..... రోల్ నెం: ..... గరిష్ఠ మార్కులు: 80

సామర్థ్యాలు	AS - I	AS - II	AS - III	AS - IV	AS - V	AS - VI	Total
ప్రశ్నల సంఖ్య	1, 5, 10, 11 14, 16, 18 20-23, 25, 26	2, 6 17, 24	3, 12 15, 33	7, 8 28 30-32	13	4, 9 19, 27	
కేటాయించిన మార్కులు	32	08	12	12	08	08	80
పొందిన మార్కులు							
గ్రేడు							

PART-A **60 Marks**

SECTION - I

సూచన: **ఈ కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలు రాయవలెను.**
ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. **4×2 = 8 మార్కులు**

1 నీటిలోని క్రిములను చంపడానికి వాడే రెండు రసాయనాల పేర్లను వాటిని ఉపయోగించే విధానం రాయుము? **(AS-1)**

2 ఆకుపచ్చని మొక్కల ఆకులపై నూనె పూస్తే ఏమవుతుంది? **(AS-2)**

3 పిండిపదార్థం ఆహారంలో ఉన్ననదీ లేనిదీ నిర్ధారించుటకు చేయు ప్రయోగంలో నీవు ఉపయోగించిన రసాయన పదార్థము, పరికరాలపేర్లు రాయండి. **(AS-3)**

4 నీవు రోడ్డు మీద నడుస్తూ పోతున్నప్పుడు వీధికుళాయి నుండి నీరు వృధాగా పోవడం చూస్తే నీకేమనిపిస్తుంది? అప్పుడు నీవు ఏమి చేస్తావు? **(AS-1)**

SECTION - II

సూచన: **కింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు రాయండి.**

ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **5×4 = 20 మార్కులు**

5 పుటాకార దర్పణానికి కుంభాకార దర్పణానికి గల బేదాలేవి? **(AS-1)**

6 తుఫాన్ అనగానేమి? అది ఏటా ఏర్పడుతుంది అని తెలుసుకొనటకు వాతావరణశాఖ వారిని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? **(AS-2)**

7 ఆగష్టు నుంచి డిసెంబర్ వరకు ఒక ప్రాంత వర్షపాతాన్ని కింద గ్రాఫ్‌లో చూసి, దాని ఆధారంగా మీ పరిశీలనలను రాయండి. **(AS-4)**



8 మీరు మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అటవీ విస్తీర్ణం, అటవీ ఉత్పత్తుల గురించి సమాచారం సేకరించాలనుకున్నారు. దీనికి కావలసిన సమాచార పట్టిక నమూనా రాయండి. **(AS-4)**

9 అడవులను భూమాతకు ఊపిరితిత్తుల వంటివి అంటారుకదా! అడవుల నరికివేత వలన అనేక నష్టాలు కలుగుతున్నాయి. దీనిని అరికట్టడానికి నీవు ఎలాంటి చర్యలు చేపట్టాలని భావిస్తున్నావు? ఏవైనా నాలుగు సూచించండి. **(AS-6)**

SECTION - III

సూచన: **కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. **4×8 = 32 మార్కులు**

10 చలనంలో ఉన్న వస్తువులోని అణువులన్నీ వస్తువు కదులుతున్న దిశలోనే కదులుతున్నట్లయితే దానిని స్థానాంతరచలనం అంటారని చలనాలను గురించి నేర్చుకున్న పాఠంలో తెలుసుకుని ఉంటారు. స్థానాంతర చలనంతోబాటు మీరు పరిశీలించిన చలనాలు ఎన్నిరకాలు? అవి ఏవి? వాటిని ఉదాహరణలతో వివరించండి. **(AS-1)**

(లేదా)

పుష్పాలన్నింటిలోనూ ఒకేరకమైన భాగాలుంటాయి? పుష్పాల ఆధారంగా వాటిని వర్గీకరించండి? ఉదాహరణలు ఇవ్వండి.

11 ఉన్ని తయారుచేయడానికి వివిధ దశలను గురించి మీరేమి గ్రహించారో వివరించండి.

(లేదా)

మధ్యాహ్న భోజన పథకం కింది పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే ఆహారపదార్థాల్లోని అంశాలు ఎన్ని? అవి ఏవి? దీనిని పోషకాహారం అనవచ్చా? మీ సమాధానాన్ని సమర్థిస్తూ రాయండి.

12 మీకు తెలిసిన సహజ సూచికలను, రసాయన సూచికలను ఒక పట్టికలో రాసి, వాటి ఉపయోగాలను నమోదు చేయండి. **(AS-4)**

(లేదా)

కింది సమాచారాన్ని చదవండి. పట్టిక రూపంలో రాయండి.

నేల కొన్ని రకాల నిర్దిష్టమైన సమాంతర పొరలతో ఏర్పడి వుంటుంది. వీటిని క్షితిజాలు అంటారు. సాధారణంగా నేలను **O, A, E, B, C, R** క్షితిజాలుగా విభజిస్తారు. **O** క్షితిజంలో హ్యూమస్ వుంటుంది. **A** క్షితిజంలో మొక్కల వేళ్ళు అభివృద్ధి చెందుతాయి. **E** క్షితిజంలోకి నీరు ఇంకుతుంది. **B** క్షితిజాన్ని ఉప మృత్తిక అంటారు. **C** క్షితిజం రాతి పొరలను కలిగి ఉంటుంది. **R** క్షితిజం క్రమక్షయం చెందని కఠిన శిలలతో ఏర్పడి వుంటుంది.

13 అనిమోమీటర్ పటం గీసి దాని ఉపయోగాలు తెల్పండి

(లేదా)

ఈ పక్క ఉమ్మెత్త పుష్పం పటంలోని బాగాలను గుర్తించుము.
భాగం 2 పుష్పానికి ఏవిధంగా సహాయపడుతుందో రాయండి.



PART - B

SECTION - IV

సూచన: • **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**

• **ప్రతి ప్రశ్నకు 1 మార్కు.** **20×1 = 20 మార్కులు**

14 ఎక్కువగా క్రొవ్వులున్న ఆహారపదార్థం ఏది? ( )

A) ఆలుగడ్డ **B)** పాలు **C)** నెయ్యి **D)** బిస్కట్

15 సరైన వాక్యాన్ని గుర్తించండి. ( )

A) శ్రేణి వలయంలో ఒక బల్బు మాడిపోతే మిగిలినవి వెలుగుతాయి.

B) శ్రేణి వలయంలో ఒక బల్బు వెలగకపోతే మిగిలినవి వెలగవు.

C) సమాంతర వలయంలో ఒక బల్బు మాడిపోతే మిగిలినవి వెలుగవు.

D) సమాంతర శ్రేణి వలయంలో బల్బులన్నీ కలిసి వెలుగుతాయి.

16 గడియారంలో నిముషాల ముల్లు చలనం. ( )

A) స్థానాంతర **B)** డోలన **C)** భ్రమణ **D)** ఆవర్తన

17 ఈ క్రింది వానిలో సరైనది కాని వాక్యం. ( )

A) కాలానికి ప్రమాణం సెకను

B) వస్తువులన్నింటికీ ఒకేరకమైన చెలనాలుంటాయి.

C) కారు వేగాన్ని గంటకు కి.మీ.లలో చెపుతారు

D) వాహనాల ప్రయాణం మొత్తంలో వేగం ఒకే విధంగా ఉండదు.

18 కింది వానిలో కీటకారపు మొక్క ( )

A) మందారం **B)** నెపంథిస్ **C)** టేకు **D)** కలబంద

19 కేక్ తయారీకి బేకరీలో ఉపయోగించే రసాయనం ( )

A) ఉప్పు **B)** బట్టలసోడా **C)** వంటసోడా **D)** పొటాషియం

20 భూమాతకు ఊపిరితిత్తుల్లాంటివి. ( )

A) అడవులు **B)** సముద్రాలు **C)** ఎడారులు **D)** నగరాలు

21 శక్తినిచ్చే పదార్థాలు ( )

A) కార్బోహైడ్రేట్లు **B)** ప్రొటీన్లు **C)** విటమిన్లు **D)** నీరు

22 పెరుగులో ఉండే ఆమ్లం ( )

A) లాక్టిక్ ఆమ్లం **B)** ఎసిటిక్ ఆమ్లం **C)** సిట్రిక్ ఆమ్లం **D)** వినిగర్

23 మానవునిలో సాధారణ శరీర ఉష్ణోగ్రత ( )

A) 38°C **B)** 37°C **C)** 36°C **D)** 40°C

24 సరైన వాక్యాన్ని గుర్తించండి. ( )

A) వేడిచేస్తే పదార్థాలు తరిగిపోతాయి **B)** వేడిచేస్తే పదార్థాలు కరిగిపోవు

C) వేడిచేస్తే పదార్థాలు సంకోచిస్తాయి **D)** వేడిచేస్తే పదార్థాలు వ్యాకోచిస్తాయి

25 గాలిలోని తేమని ..... అంటారు. ( )

A) పీడనం **B)** ఆర్ద్రత **C)** ఒత్తిడి **D)** వ్యాపనం

26 చలి నుండి రక్షణ కలిగించే దుస్తులు, ( )

A) నూలు **B)** పట్టు **C)** ఉన్ని **D)** పాలిస్టర్

27 కింది వానిలో ఏది సరయిన వాక్యం. ( )

A) పీచు ఆహార పదార్థాలు మలబద్ధకాన్ని కలిగిస్తాయి.

B) పీచు ఆహార పదార్థాలు మలబద్ధక కారకాలు.

C) పీచు ఆహార పదార్థాలు మలబద్ధకాన్ని తొలగిస్తాయి.

D) పీచు ఆహార పదార్థాలు బియ్యంలో ఉంటాయి.

28 ఏ మట్టి ఎక్కువనీటిని నిల్వచేసుకుంటుంది? ( )

A) బంకమట్టి **B)** ఇసుకనేల **C)** లోమ్‌నేల **D)** రాతినేల

29 గాలి తగలడం వల్ల తుప్పు పట్టే లోహం. ( )

A) ఇనుము **B)** బంగారం **C)** స్టీలు **D)** అల్యూమినియం

30 సత్యము కానిది. ( )

A) హైదరాబాద్ కంటే విజయవాడలో గాలిలో తేమ ఎక్కువ

B) అనంతపురం కంటే నెల్లూరులో గాలిలో తేమ ఎక్కువ

C) తీరప్రాంతాలలో ఎండాకాలంలో గాలిలో తేమ ఎక్కువ ఉండును.

D) కడపకంటే కాకినాడలో తేమ ఎక్కువ.

31 ఘట సంకేతంలో ఏ గీత ధనధ్రువాన్ని సూచిస్తుంది? ( )

A) పొడవు **B)** వెడల్పు **C)** పొట్టి **D)** బాణం

32 ఎక్కువ ప్రతిబింబాలు కనిపించాలంటే ( )

A) దర్పణాల సంఖ్య తగ్గించాలి **B)** దర్పణాల మధ్య కోణం తగ్గించాలి

C) దర్పణాల సంఖ్య పెంచరాదు **D)** దర్పణాల మధ్య కోణం పెంచాలి.

33 విద్యుత్ ఉపపకరణాలలోని ఫిలమెంట్ ద్వారా విడుదలయ్యే ఉష్ణం..... మీద ఆదారపడును. ( )

A) తీగ రకం **B)** తీగ మందం **C)** తీగ రూపం **D)** తీగ రంగు

SUMMATIVE ASSESSMENT- III

MODEL QUESTION PAPER

GENERAL SCIENCE

Class: 7 **Marks : 80**

Time: 2hrs. 30 min,

	AS - I	AS - II	AS - III	AS - IV	AS - V	AS - VI	Total
S. No. of Questions	1, 5, 10, 11 14, 16, 18 20-23, 25, 26	2, 6 17, 24	3, 12 15, 33	7, 8 28 30-32	13	4, 9 19, 27	
Marks	32	08	12	12	08	08	80
Marks Secured							
Grade							

PART- A

SECTION - I

(4 × 2 = 8 Marks)

Answer the following questions in two or three sentences
Each question carries TWO Marks.

1. Name two chemicals used to disinfect the water?
2. What happens if stomata leaves of a gree plant are coated with oil?
3. Name the chemical substance that used to fonfirm the presence
4. If you see water running off from a public tap what would you do about it?

SECTION - II

(4 × 5 = 20 Marks)

Answer the following questions in three or four sentences.
Each question carries FIVE Marks.

5. What are the differences between convex and concave mirrors?
6. What is cyclone and its effects on environment? What type of questions would you ask persons in the meteorological station about it?

7. Observe the graph showing rainfall (in mm) of a place from August to December. Write down the observations from it?



8. You want to collect information about forest area and forest products in our State. For this prepare a model information table.

9. Forests are lungs of our mother earth. They are so many problems due to deforestation. to over come this what suggestions you would like to implement. Suggest any four of yours.

SECTION - III

(8 × 4 = 32 Marks)

Answer the following questions. Each question carries 8 Marks

10. You learnt that if all parts of a moving body move in the direction of motion is said translatory motion. In addition to this what are, the other types of motions? Explain them with suitable examples.

(or)

Do all flowers have same parts? Give examples of some flowers and explain your answer?

11. Explain you understanding about various stages in making of wool.

(or)

List our the food components which are present in the mid-day-meal served at your school. Is it balanced diet? Support your answer?

12. Prepare a list of natural indicators and chemical indicators. Write the uses of those indicators in a tabular form.

(or)

Read the following passage. Correct it into a tabular form.

Soil is make up of distinct horizontal layers called Horizons. They are devided into O, A, E, B, C and R horizons. O - horizon made of mostly of humus, Plant roots can grow in A - horizon. Water drips through E - horizon. B - horizon is also called subsoil. C - horizon consists of slightly broken up bedrock where as R - horizon have unweathued Rock.

13. Draw the diagram of a Anemometer and mention its uses?

(or)

Label the parts of Datura flower drawn here

Explain in what way part-2 helps to flower.



PART - B
SECTION - IV

(20 × 1= 20 Marks)

Put correct answer in the brackets given below

14. Which food material is rich in fat? ( )
A) Potato B) Milk C) Ghee D) Biscuit

15. Identify the correct statement. ( )
A) If one bulb is fused off all the remaining bulbs glow in series circuit
B) If one bulb will not glow the remaining bulbs also will not glow in series circuit
C) If one bulb will fuse off the remaining bulbs will not glow in parallel circuit.
D) All the bulbs will glow in parallel circuit

16. Movement of minutes hand in a clock. ( )
A) Translatory B) Oscillatory C) Rotatory D) Periodic

17. Incorrect statement (of the following questions) ( )
A) Second in the unit of Time
B) All the objects have similor movements
C) Speed of a car is measured in kilometers / hour
D) Total movement of vehicles is not with same speed.

18. Insectivorous plant ( )
A) Rosa Sinesis B) Nepenthes C) Teak D) Aloe Vera

19. Chemical name which is used in the preparation of Cake ( )
A) Salt B) Washing Soda C) Cooking Soda D) Potassium

20. Lungs of the earth ( )
A) Forests B) Seas C) Deserts D) Towns

21. Energy giving food substances. ( )
A) Carbohydrates B) Proteins C) Vitamins D) Water

22. Acid present is curd ( )
A) Lactic Acid B) Acetic Acid C) Citric Acid D) Venigar

23. Normal body temperature of a man ( )
A) 38°**C** B) 37°**C** C) 36°**C** D) 40°**C**

24. Choose the correct statement. ( )
A) Substances will reduce on heating
B) Substances will not dissolves on heating
C) Substances will contract on heating
D) Substances will retract on heating

25. The dampness of air is called ..... ( )
A) Pressure B) Humidity C) Evaporation D) Diffusion

26. Kind of cloth that protects is from cold ( )
A) Cotton B) Silk C) Wool D) Polyester

27. Which is a true statement. ( )
A) Fibre food material causes constipation
B) Fibre food material is a factor of constipation
C) Fibre food material eliminates constipation
D) Fibre food material is present in rice.

28. Which kind of soil retains the water molecules? ( )
A) Clay B) Sandy C) Loam Soil D) Gravel

29. Metal that rusts due to the exposure of humidity ( )
A) Iron B) Gold C) Steel D) Aluminum

30. Statement which is not true ( )
A) The humidity of Vijayawada is more that Hyderabad
B) The humidity of Nellore in more than Ananthapur
C) The humidity is more at Costal areas during summer
D) The humidity is less in Kakinada than Kadapa

31. Which line denotes positive pole in a cell ( )
A) Long B) Width C) Short D) Arrow

32. Increase in the number of images can be done by ( )
A) Reducing the number of mirrors B) Reducing the angle of mirrors
C) Not to increase the number of mirrors D) Increase the angle of mirrors

33. The amount of heat liberated through the filament in an electrical appliance depends on -
-------- ( )
A) Type of wire B) Thickness of wire
C) Nature of wire D) Color of wire

సంగ్రహణాత్మక మదింపు - 3

మాదిరి ప్రశ్నా పత్రం

జీవశాస్త్రం

తరగతి: 8 **సమయం: 2:45 ని.**

గరిష్ఠ మార్కులు: 40

సామర్థ్యాలు	AS - I	AS - II	AS - III	AS - IV	AS - V	AS - VI	Total
ప్రశ్నల సంఖ్య							
కేటాయించిన మార్కులు	16	4	6	6	4	4	40
పొందిన మార్కులు							
గ్రేడు							

సూచనలు:

i) **అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.**

ii) **మొదటి 15 నిమిషాలు ప్రశ్నాపత్రాలు చదవడానికి, మిగిలిన 2.30 నిమిషాలు సమాధానాలు రాయుటకు.**

iii) **సెక్షన్- III నందు choice ఉండదు. ప్రతి ప్రశ్నల మధ్య అంతర్గత choice ఉంటుంది.**

SECTION - I

4×1 = 4 మార్కులు

సూచన: **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**

ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

ప్రతి ప్రశ్నకు 1 లేదా 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1. కేంద్రక పూర్వకణాన్ని, నిజకేంద్రక కణముతో ఎలా విభేదిస్తుంది? **(AS 1)**
2. మన పరిసరాలలోని కొన్ని జీవుల ప్రత్యుత్పత్తి విధానాన్ని నియంత్రిస్తే ఏమి జరుగుతుంది. **(AS 2)**
3. సంహిత ఒక చెరువులో సేకరించిన టాడ్‌పోల్‌ను చేపగా భావించి జాగ్రత్తగా అక్వేరియంలో ఉంచింది. కొన్ని రోజుల తరువాత సంహిత దానిలో ఏమి మార్పు గమనిస్తుందో రాయండి. **(AS 3)**
4. బాల్య వివాహం ఒక సామాజిక దురాచారం అని మీకు తెలుసు. దీనిని నివారించడానికి నిర్వహించబడిన ఏవైనా రెండు కార్యక్రమాలను సూచించండి **(AS 6)**

SECTION - II

5×2 = 10 మార్కులు

సూచన: **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**

ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

ప్రతి ప్రశ్నకు 4 నుంచి 5 వాక్యాల్లో సమాధానాలివ్వండి.

5. ఒకే ఆహారపు అలవాటుగల రెండు వేరు వేరు జాతులు జీవులు ఒకే ఆవరణ వ్యవస్థలో జీవిస్తే ఏమవుతుంది? **(AS 1)**

6. క్లోనింగ్ గురించి తెలుసుకోవడానికి నీవు మీ జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? **(AS 4)**

7. మీ పొలంలో లేదా పాఠశాల తోటలో మీరు పరిశీలించిన ఉత్పత్తిదారులు, వినియోగదారులు మరియు విచ్ఛిన్నకారుల జాబితా రాయండి. **(AS 4)**

8. పారదర్శకంగా ఉన్న స్వచ్ఛమైన నీటిని త్రాగటం ఆరోగ్యానికి మంచిది? ఎందుకు? **(AS 6)**

9. కింది పట్టికను చదివి ప్రశ్నలకు సమాధానమివ్వండి **(AS 4)**

వ్యాధి పేరు	వ్యాప్తికారక సూక్ష్మజీవి	వాధివ్యాప్తి మాధ్యమం	వ్యాధి నిరోధక పద్ధతులు
క్షయ	బాక్టీరియా	గాలిద్వారా	టీకాలు (వాక్సినేషన్)
మశూచి	వైరస్	గాలిద్వారా	టీకాలు (వాక్సినేషన్)
డెంగ్యూ	వైరస్	ఎడిస్ దోమ	దోమ తెరలు, దోమలను పారద్రోలే రసాయనాలు
కలరా	బాక్టీరియా	కలుషితనీరు, ఆహారం	వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత
మలేరియా	ప్లాస్మాడియం	ఆడ అనాఫిలస్ దోమ రసాయనాలు	దోమతెర, దోమలను నివారించు

i) దోమ తెరలనుపయోగించడం ద్వారా ఏ వ్యాధులను నివారించవచ్చు.

ii) మలేరియా కన్నా మసూచి వ్యాధి తొందరగా వ్యాపించడానికి కారణం ఏమిటి?

SECTION - III

4×4 = 16 మార్కులు

సూచన: **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**

ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక (చాయిస్) లు ఉంటాయి. వీటిలో ఒకటి మాత్రమే రాయాలి.

ప్రతి ప్రశ్నకు సమాధానాలు 8 నుండి 10 వాక్యాలతో ఉండాలి.

10. ఏ జీవులు సజీవులకు నిర్జీవులకు మధ్య అనుసంధానం అనుకుంటున్నారు? ఎందుకు? వివరించండి.

(లేదా)

ఆహార జాలకం గురించి మీరేమి అవగాహన చేసుకున్నారు? ఆహార జాలాన్ని మీ సొంత ఉదాహరణలలో రేఖాచిత్రం ద్వారా వివరించండి. **(AS 1)**

11. సహజ ఎరువులు అంటే ఏమిటి? ఎలా తయారగును? రెండు ఉదాహరణలిమ్ము? వాటిని ఎలా తయారుచేస్తారు. ఎందుకు జీవ ఎరువులు అని కూడా అంటారు?

(లేదా)

మట్టి రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలు సక్రమంగా పెరగవు. దీనిని నీవు సమర్థిస్తూ మీ సమాధానాన్ని బలపరుస్తూ వివరణ రాయండి. **(AS 4)**

12. మీరు లాక్టోబాసిల్లన్‌ను ప్రయోగశాలలో పరిశీలించినప్పుడు అనుసరించిన విధానాన్ని వివరించండి. ఆ సమయంలో మీరు ఎదుర్కొన్న సమస్యలు ఏమిటి? **(AS 3)**

(లేదా)

కణ నిర్మాణం, కేంద్రకాన్ని పరిశీలించుటకు ఉల్లిపొర స్లైడ్ మరియు బుగ్గ కణాలు కలిగిన స్లైడులను తయారుచేసే సందర్భాలను దృష్టిలో ఉంచుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

i) స్లైడుపైన ఉల్లిపొర వేసినపుడు మడత పడకుండా ఉండాలి. ఎందుకు? పడకుండా ఉండడానికి నీవు ఏ జాగ్రత్తలు తీసుకుంటావు?

ii) ఉల్లిపొర స్లైడుపై సాఫ్రనిన్ లేదా మిథైల్ ఆరంజ్ పోయాలి. ఎందుకు?

iii) స్లైడును సూక్ష్మదర్శినిలో పరిశీలించేటప్పుడు ఎక్కువగా ఉన్న సాఫ్రనిన్ తొలగిస్తారు? ఎందుకు?

iv) బుగ్గకణాలు సేకరించేటపుడు మనం నోటిని శుభ్రంగా కడగాలి ఎందుకు?

13. స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ పటం గీచి బాగాలు గుర్తించండి. ఫాలోపియన్ నాళం విధులు రాయండి? **(AS 5)**

(లేదా)



పై పటమును పరిశీలించి కింది ప్రశ్నలకు సమాదానాలు రాయండి

i) A, B, C, D గా ఉన్న వాటి భాగాల పేర్లు రాయండి?

ii) నీటి ప్రసరణకు తోడ్పడే భాగమేది?

PART - B
SECTION - IV

(20 × ½ = 10 Marks)

సూచన:
- **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**
- **ప్రతి ప్రశ్నకు ½ మార్కు.**

14. కణమును కనుగొన్న శాస్త్రవేత్త? ( )
A) రాబర్ట్ బ్రౌన్ **B)** రాబర్ట్ హుక్ **C)** ల్యూవెన్‌హాక్ **D)** కిర్‌చాఫ్

15. అతిదేయికి వ్యాధిని సంక్రమింపచేసే బాక్టీరియాలను చంపడానికి వాడే మందులను ..... అంటారు? ( )
A) నొప్పి నివారణలు **B)** ప్రతిదేహాలు **C)** ఆంటిబయాటిక్ **D)** వాక్సిన్

16. కీటకం ద్వారా వ్యాప్తిచెందే ప్రొటోజోవా జీవి కలిగించే వ్యాధి? ( )
A) డెంగ్యూ **B)** చికున్ గున్యా **C)** మలేరియా **D)** స్వైన్ ఫ్లూ

17. ఆరియోమైసిన్‌ను కనుగొన్నవారు? ( )
A) వై. సుబ్బారావు **B)** ఫ్లెమింగ్ **C)** జానస్ సాక్ **D)** జెన్నర్

18. అండోత్పాదక జీవి? ( )
A) ఆవు **B)** పంది **C)** కోడి **D)** ఏనుగు

19. మొగ్గ తొడగడం ద్వారా ప్రత్యుత్పత్తి జరుపుకొనే జీవి? ( )
A) హైడ్రా **B)** అమీబా **C)** పారామీసియం **D)** బాక్టీరియా

20. మానవ ప్రత్యుత్పత్తిలో ఫలదీకరణం తరువాత ఏ బాగం గర్భాశయానికి అంటిపెట్టుకొనుంటుంది? ( )
A) అండం **B)** పిండం **C)** శుక్రకణం **D)** సంయుక్తబీజం

21. ఒకరి నుండి మరొకరికి ఎయిడ్స్ వ్యాధి ఇలా వ్యాప్తి చెందుతుంది. ( )
A) కలసి బోజనం చేయడం ద్వారా **B)** రక్త మార్పిడి ద్వారా
C) కలిసి తలదువ్వడం ద్వారా **D)** దోమకాటు వలన

22. పంటపొలాలకు నీటిని చుక్కల రూపంలో నీరు పారుదల చేసే పద్ధతి? ( )
A) పుల్లీ విధానం **B)** బిందుసేద్యం **C)** స్ప్రింక్లింగ్ **D)** లివర్ పద్ధతి

23. పంటలో కలుపు మొక్కలకు తొలగించుటకు రైతు దీనిని వాడతారు? ( )
A) గొర్రు **B)** నాగలి **C)** గొడ్డలి **D)** కల్టివేటర్

24. క్రింది వాటిని జతపరచండి. ( )

1) ముష్కాలు	( )	i) ఈస్ట్రోజన్
2) అంతఃస్రావగ్రంధులు	( )	ii) పియూషగ్రంధి
3) రజస్వల	( )	iii) శుక్రకణం
4) స్త్రీ హార్మోను	( )	iv) మొట్టమొదట రుతుస్రావం

A) 1-iii, 2-ii, 3-ii, 4-i **B)** 1-i, 2-ii, 3-iv, 4-iii
C) 1-ii, 2-i, 3-iii, 4-iv **D)** 1-i, 2-iv, 3-iii, 4-ii

25. (i) X జంతువులకు బాహ్య చెవులున్నాయి. ( )
(ii) Y జంతువులకు బాహ్య చెవులులేవు.
దీనినిబట్టి, అండోత్పాదకం, శిశోత్పాదకాలను గుర్తించండి.
A) i- అండోత్పాదకం, ii- శిశోత్పాదకం **B)** i- శిశోత్పాదకం, ii- అండోత్పాదకం
C) రెండూ శిశోత్పదకాలు **D)** రెండూ అండోత్పాదకాలు

26. న్యూజిలాండ్‌లో దీనిని ఎండమిక్ జంతువుగా ప్రకటించారు. ( )
A) కంగాలు **B)** కివి **C)** నెమలి **D)** తెల్లపులి

27. (i) సీత ఎక్కువ వేడిగా ఉన్న పాలకు ఒక స్పూన్ పెరుగు కలిపింది. ( )
(ii) రమణ గోరువెచ్చని పాలకు స్పూన్ పెరుగు కలిపాడు.
(iii) మీన చల్లని పాలకు స్పూన్ పెరుగు కలిపింది.
పై వానిలో ఏ సందర్భంలో పాలు పెరుగుగా మారింది
A) సీత **B)** రమణ **C)** మీన **D)** అన్ని సందర్భాల్లో

28. ఒక విద్యార్థి అనేక రకాల వ్యాధి కలిగిన మొక్కలను సేకరించారు. ఏ మొక్కకు తిక్కా తెగులు వచ్చి ఉండవచ్చు. ( )
A) జొన్న **B)** గోదుమ **C)** వేరుశనగ **D)** కొబ్బరి

29. క్రింది వానిలో ఏవి ఉత్పత్తిదారులు? ( )
A) నక్క **B)** శిలీంద్రం **C)** కోడి **D)** గడ్డి

30.  ఈ బొమ్మను పరిశీలించి జరిగే ప్రక్రియను రాయండి ( )
A) ఫలదీకరణం **B)** విచ్ఛిత్తి **C)** కోరకీభవనం **D)** ముక్కలవడం

31. అంతరించిపోతున్న మొక్కలు, జంతువుల గురించి "Red Data Book" ప్రచురించిన వారు ( )
A) World wild life federation **B)** Indian wild life Federation
C) State wild life federation **D)** American wild life federation

32. సముద్ర తీరప్రాంతాలలో పెరిగే అడవులు ( )
A) మాంగ్రూవ్స్ **B)** అడవులు **C)** ట్రాపికల్ రెయిన్ అడవులు **D)** డెసిడ్యూ అడవులు

33. ఓజోన్ పొర తరగడానికి కారణం ( )
A) క్లోరో ఫ్లూరో కార్బన్‌లు **B)** ఆక్సిజన్ **C)** నైట్రోజన్ **D)** హైడ్రోజన్

SUMMATIVE ASSESSMENT - III
MODEL QUESTION PAPER
BIOLOGICAL SCIENCE

Class: 8 **Marks : 40**

Time: 2hrs. 45 min.

A.S.	I	II	III	IV	V	VI	Total
Number of Questions							
Allotted Marks	16	4	6	6	4	4	
Marks obtained							
Grade							

Marks: 30

Instructions:

(i) The question paper comprises of FOUR Sections.i.e., I, II, III and IV.

(ii) All Questions are compulsory.

(iii) There is no overall choice\. However there is internal choice to the questions under section - III.

(iv) In the time duration of 2 hrs. 45 minutes, 15 minutes of time is exclusively allotted to read and understand to question paper.

SECTION - I

(4 × 1 = 4 Marks)

Note:

(i) Answer all the questions

(ii) Each question carries ONE Marks.

(iii) Answer each question in 1 or 2 sentences.

1. How can you differentiate prokaryotic cell with that of eucaryotic cell? **(AS1)**
2. What would happen if all the organisms stop the process of Reproduction? **(AS2)**
3. Samhitha found a tadpole in a pond. She collected it carefully and put it in an aquarium supposing it a fish. After some days what did the find and why? **(AS3)**
4. You know that early marriage is a social taboo. Prepare two slogans to prevent this? **(AS6)**

SECTION - II

(5 × 2 = 10 Marks)

Note:

(i) Answer all the questions

(ii) Each question carries TWO Marks.

(iii) Answer each question in 4 to 5 sentences.

5. What happens when two animals having similar habits share one ecosystem? **(AS-1)**

6. What questions would you pose to know more details about cloning? **(AS-2)**

7. List out producers, consumer and decomposers that you observed in your agricultural field or school garden? **(AS-4)**

8. Clear and transparent water is always suitable for drinking comment? **(AS-6)**

9. Study the table and answer the questions? **(AS-4)**

Name of the Disease	Causative Micro Organism	Mode of Transmission	Preventive measures
Tuberculosis	Bacteria	Air	Vaccination
Chickenpox	Virus	Air	Vaccination
Dengue	Virus	Mosquitoes	Use mosquito nets and repellents
Cholera	Bacteria	Contaminated water and food habits	personal hygene and good sanitary
Malaria	Parasite	Mosquitoes	Use mosquto nets

(i) Which diseases can be prevented by using mosquito nets?

(ii) Name the diseases transmitted by Air?

SECTION - III

(4 × 4 = 16 Marks)

Note:

(i) Answer all the questions

(ii) Each question carries FOUR Marks.

(iii) There is internal choice for each question. Only one option is to be attempted,

(iv) Answer each question in 8 to 10 sentences.

10. Which organisms are interlinked between living and non living organism? Why do you think so? **(AS-1)**

(or)

What do under stand by food web? Describe it with your own words with the help of a diagrammatic representation? **(AS-1)**

11. What is natural manure? How could you prepare it? Give two examples? Why is it called eco-friendly? **(AS-1)**

(or)

Road side plants cannot grow properly - Find your own reasons and explain to support your arguments? **(AS-1)**

12. Write the procedure of the experiment conducted by you in your laboratory to observe the lactobacillus bacteria in curd? **(AS-3)**

(or)

We prepared slides of onion and cheek cell in our lab to observe cell structure and the nucleus. Answer the questions based by the experiment.

(i) While we place the onion peel on the slide, it should not be folded before having covered it with cover slip. Why? What precautions will you take for it?

(ii) Why should we stain onion peel and cheek cells with safraninormethylene blue?

(iii) Why do we remove excess stain before observing under microscope.

(iv) Why do we wash our mouth cleanly, before and after scrapping the inner surface of cheek to collect cheek cells?

13. Draw the diagram of female reproductive system and label the parts? Write the functions of fallopian tube. **(AS-5)**

(or)

Observe the diagram and answer the questions



(i) Name the parts A, B, C and D

(ii) Which part helps in conduction of water? **(AS-5)**

PART - B
SECTION - IV

(20 × ½ = 10 Marks)

Note:

(i) Answer all the questions

(ii) Each question carries ½ Mark.

(iii) Answer should be written on question paper itself

Choose the right answer.

14. Cell was discovered by ( )
A) Robert Brown B) Robert Hooke C) Leeuwenhoek D) Kircher

15. Pathogenic micro-organisms like bacteria present in host cells are killed by medicines called ( )
A) Pain killer B) Antibodies C) Antibiotics D) Vaccines

16. The disease caused by a protozoan and spread by an insect is ( )
A) Dengue B) Chikungunya C) Malaria D) Swine flue

17. Who synthesited Aureomycin ( )
A) Y. Subba Rao B) Flemming C) Joans Salk D) Jenner

18. Which an oviparous among the following. ( )
A) Cow B) Pig C) hen D) elephant

19. Reproduction by budding takes place in ( )
A) Hydra B) Amoeba C) Paramecium D) Bacteria

20. In human beings, after fertilisation, the structure which gets embedded in the wall of uterus is ( )
A) Ovum B) Sperm C) Foetus D) Zygote

21. AIDS can spread from an infected person to another person through ( )
A) Sharing food B) Blood transfusion
C) Sharing comb D) Mosquito bite

22. The sytem of irrigation where water is supplied drop by drop near the roots of plant is called. ( )
A) Pulley system B) drip system
C) Sprinklers system D) lever system

23. Which following tool would a farmer use to remove weeds from the field ( )

A) harrow B) plough C) Axe D) Cultivator

24. Choose correct answer from the following matching ( )

1. Testes	( )	(i)	Estrogen
2. Endocrine gland	( )	(ii)	Pituitary
3. Menarche	( )	(iii)	Sperm
4. Female hormone	( )	(iv)	release of ova for first time

A) 1-iii, 2-ii, 3-iv, 4-i B) 1-i, 2-ii, 3-iv, 4-iii

C) 1-ii, 2-i, 3-iii, 4-iv D) 1-i, 2-iv, 3-iii, 4-ii

25. (i) X-Animal does not have external ears.

(ii) Y- Animal does not have external ears

using above information which one oviparous and which one is viviparous according to the information given above ( )

A) i-oviparous, ii-viviparous B) i-viviparous, ii-oviparous

C) Both i and ii viviparous D) Both i and ii oviparous

26. Which is endemic to New zealand ( )

A) Kangaroo B) Kiwi C) Peacock D) White tiger

27. (i) Seema has added one tea spoon curd to hot milk.

(ii) Ramana has added one tea spoon curd to lukewarm milk.

(iii) Meena has added one tea spoon curd to cold milk

Whose milk is supposed to turn into curd ( )

A) Seemas B) Ramana's

C) Meena's D) Non of the above

28. A student collected some diseased plants. In which plant he may be observe Tikka disease. ( )

A) Maize B) Wheat

C) Ground nut D) Coconut

29. Which of the following is a producer? ( )

A) Fox B) Fungus C) Hen D) Grass

30.

Observe the diagram and name the process ( )

A) Fertilization B) Fission C) Budding D) Fragmentation

31. ‘ TheRed data book’ containing the details of endangered and threatened species of floure and fauna is published by ( )

A) World wild life federation B) Indian wild life federation

C) State wild life federation D) American wild life federation

32. The forests that grow in back water low depth areas of sea shore are ( )

A) Mangroves B) Forests

C) Tropical rain forests D) Deciduous forests

33. Depletion of the ozone layer is caused by ( )

A) CFC B) Oxygen C) Nitrogen D) KFC

సంగ్రహణాత్మక మదింపు - 3

మాదిరి ప్రశ్నా పత్రం

జీవశాస్త్రం

తరగతి: 9 **సమయం: 2:30 ని.**

గరిష్ఠ మార్కులు: 40

సామర్థ్యాలు	AS - I	AS - II	AS - III	AS - IV	AS - V	AS - VI	Total
ప్రశ్నల సంఖ్య							
కేటాయించిన మార్కులు	16	4	6	6	4	4	40
పొందిన మార్కులు							
గ్రేడు							

ప్రశ్నాపత్రం చదువుకోవడానికి అదనంగా 15ని II కేటాయించడమైంది

PART - A

మార్కులు : 30 **సమయం: 2 ½ గం II**

SECTION - I

4×1 = 4 మార్కులు

సూచన: **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**
ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

1. ఏకదళ బీజాలు, ద్విదళ బీజాలకంటే ఎలా భిన్నంగా ఉంటాయి?
2. సముద్రపు చేపను మంచినీటి ఎక్వేరియంలో ఉంచితే ఏమవుతుంది?
3. పక్షుల ప్రవర్తన పరిశీలనకు టాగింగ్ అనే ప్రక్రియ ఎందుకు ఉపయోగపడుతుంది?
4. కొలనులో మొక్కలన్నీ చనిపోయాయనుకుందాం. వాటి ప్రభావం జంతువులపై ఎలా ఉంటుంది?

SECTION - II

5×2 = 10 మార్కులు

సూచన: **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**

ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

5. కింది జీవులలో కనిపించే ప్రత్యేక అనుకూలనాలు ఏవి?
   ఎ) మడ అడవులు బి) ఒంటె సి) డాల్ఫిన్ డి) ప్లవకాలు
6. నీవు వైద్యుని కలిసే అవకాశం వస్తే చెవికి వచ్చే వ్యాధులను గూర్చి తెలుసుకోవడానికి ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?
7. మీరు పాఠశాలలో పాక్షిక పారగమ్య త్వచంను తయారుచేసే ప్రయోగంను నిర్వహించారుకదా! ప్రయోగ విధానంను క్లుప్తంగా రాయండి.
8. నేడు నేల కాలుష్యం అనేది మనం ఎదుర్కొంటున్న సమస్య. నేల కాలుష్య కారకాలను, వాటి వలన దుష్ఫలితాలను క్రింది పట్టికలో రాయండి

వ. నెం.	కాలుష్య రకం	కాలుష్యప్రభావం

9. విద్యుత్‌ను పొదుపుగా వాడడానికి నీవు జాగ్రత్తలు తీసుకోవాలని అనుకుంటే నీవు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటావు?

SECTION - III

4×4 = 16 మార్కులు

సూచన: **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.**

ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

10. రాజయ్య పొలం వర్షాభావ పరిస్థితులు అధికంగా ఉన్న ప్రదేశంలో ఉన్నది. ఆయన ఏ రకమైన పంటలను పండించాలి? ఎలా వండించాలో ఒక నివేదిక రాయండి.

(లేదా)

నిత్యజీవతంలో ద్రవాభిసరణ జరిగే ఏదేని నాలుగు సన్నివేశాలను రాయండి,

11. చేపలు, ఉభయచరాలు, పక్షులలో మీరు గమనించిన సాధారణ లక్షణాలను రాయండి.

(లేదా)

మీ గ్రామంలోని చెరువు నీటిలో ఉన్నప్పుడు అనేక కప్పలు ఉండేవి. కాని వేసవి కాలంలో చెరువు ఎండిపోయినపుడు కప్పలు కనబడవు. అవి ఏమై ఉండవచ్చు. తిరిగి వర్షంపడి చెరువు నిండినప్పుడు కప్పలు ఎక్కడనుండి వస్తాయి?

12. శ్రవభిజ్ఞానంను గూర్చి తెలుసుకోవడానికి నీవు నిర్వహించిన ప్రయోగంను రాయండి. ఈ ప్రయోగంలో ఉపయోగించిన రబ్బరు పొర మీకు ఏ విధంగా సహాయపడింది.

(లేదా)

పటం-3(బి) పేజి 40

సుమ ఒక ప్రయోగం చేయడానికి బంగాళదుంపను చిత్రంలో చూపిన విధంగా తయారుచేసింది. ఆమె చేయబోయే ప్రయోగంను వివరించండి.

13. చర్మం అంతర్నిర్మాణమును చిత్రం గీచి భాగాలు గుర్తించండి. బాహ్యచర్మంలో గల గ్రంథులను పేర్కొనుము.

(లేదా)



చిత్రం చూడండి. ప్రశ్నలకు జవాబులివ్వండి.

i) ఇది ఏ చిత్రమో గుర్తించి భాగాలు రాయండి.

ii) కణకవచం ఎలా నిర్మితమై ఉంటుంది.

PART - B

మార్కులు : 10

సూచన:
- **అన్ని ప్రశ్నలకు సమాధానాలు A, B, C, D రూపంలో రాయవలెను.**
- **ప్రతి ప్రశ్నకు ½ మార్కు.**

14. విశ్వదాత ( )

A) శిబి చక్రవర్తి **B)** A, B రక్తవర్గం **C)** O రక్తవర్గం **D)** కర్ణుడు

15. కింది వాటిని జతపరచండి. ( )

a. కేంద్రకం	( )	i. విర్కోవ్
b. కణం	( )	ii. రాబర్ట్ హుక్
c. కొత్తకణాలు	( )	iii. రాబర్ట్ బ్రౌన్

A) a-i, b-ii, c-iii **B)** a-ii, b-iii, c-i **C)** a-iii, b-ii, c-i **D)** a-iii, b-i, c-ii

16. వర్గీకరణ విధానం 'రంగం'తో ప్రారంభమై కింది దానితో ముగుస్తుంది. ( )

A) కుటుంబం **B)** ప్రజాతి **C)** జీవం **D)** జాతి

17. ఓజోన్ పొర తగ్గిపోవుటను గూర్చి మీఅ సమాచారం సేకరించారు. దానికి కారణాలు కార్బన్‌డైఆక్సైడ్, కార్బన్‌మోనాక్సైడ్‌గా మీరు గుర్తించారు. వీటితోబాటు మరోముఖ్యకారకం కింది వాటిలో ఏది? ( )

A) ఆక్సిజన్ **B)** క్లోరోఫ్లోరో కార్బన్‌లు **C)** హైడ్రోజన్ సల్ఫైడ్ **D)** రేడియేషన్

18. పంట మార్పిడి పాటించకపోతే ఏమవుతుంది? ( )

A) భూసారం రెండితలు పెరుగుతుంది **B)** పంట దిగుబడి పెరుగుతుంది

C) నేల సారవంతం, భూసారం తగ్గిపోతుంది **D)** నేలసారం పెరిగి, భూసారం తగ్గును

19. కింది a, b వాక్యాలను పరిశీలించండి. ( )

a. క్యాంగ్రూ ఎలుక జీవితకాలమంతా నీరు త్రాగకుండా జీవిస్తుంది

b. సాండ్‌గ్రౌజ్ తన కడుపులో క్రాప్ అనే భాగంలో నీటిని నింపుకుంటుంది.

A) a, b రెండూ సత్యాలే **B)** a సత్యం b అసత్యం

C) a అసత్యం b సత్యం **D)** a, b రెండూ అసత్యాలే

20. జన్యుమార్పిడి పంటకు ఉదాహరణ ( )

1) మొక్కజొన్న 2) బి.టి. పత్తి 3) బి.టి. వంకాయ 4) బి.టి. మిరప

A) 1 మాత్రమే సరైనది **B)** 1, 2, 3 సరైనవి

C) 3,4 సరైనవి **D)** 2, 3 సరైనవి

21.

1	2	3	4
అజటోబాక్టర్	మైకోరైజా	పెన్సీలియం	డయాటమ్

( )

A) 2 **B)** 1 **C)** 3 **D)** 4

22. రైతులు భూసార పరీక్షలు జరపకపోతే ఏమవుతుంది? ( )

A) నేలస్వభావం తెలుసుకోలేరు **B)** నేలను దున్నలేరు

C) దిగుబడి తగ్గిపోతుంది **D)** నేలకు కావలసిన ఎరువులు వేయలేడు

23. జంతువుల ప్రవర్తన శాస్త్రీయంగా అధ్యయనం చేసే శాస్త్రం ( )

A) ఇథాలజీ **B)** ఇకాలజీ **C)** హిస్టాలజీ **D)** ఆనిమల్ బయాలజీ

24. కింది వాటిని జతపరచండి. ( )

a. నిబంధన ( ) i. బాతు, దాని పిల్లలు

b. అనుకరణ ( ) ii. కుక్క, లాలాజలం

c. అనుసరణ ( ) iii. చింపాంజీ, పండ్లు

A) a-ii, b-iii, c-i **B)** a-iii, b-i, c-ii **C)** a-i, b-ii, c-iii **D)** a-i, b-iii, c-ii

25. ఒక వ్యక్తి నాలుక ఎక్కువ ఉప్పగా ఉన్న పదార్థం రుచి చూశాడు. అప్పుడు ఆవ్యక్తి ( )

A) ఉప్పటి పదార్థాలను తినడం నేర్చుకుంటాడు

B) ఉప్పటి పదార్థాలను తినడానికి ఇష్టపడతారు

C) ఉప్పటి పదార్థాలను తినడానికి ఇష్టపడడు

D) అంతకంటే తక్కువ ఉప్పదనం కలిగిన పదార్థాల రుచి తెలుసుకోలేడు

26. కంటి ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ ( )

A) విటమిన్ 'A' **B)** విటమిన్ 'B' **C)** విటమిన్ 'C' **D)** విటమిన్ 'D'

27. ప్రయోగశాలలో రియోపత్రంను ఉపయోగించి క్రింది పరిశీలన చేయవచ్చు? ( )

A) పత్రరంధ్రాల పరిశీలన **B)** ప్లాస్మాపొర పరిశీలన

C) బాహ్యచర్మ పరిశీలన **D)** నాలికాపుంజాల పరిశీలన

28. కాండంలో పార్శ్వపు అంచులచుట్టూ వర్తులంగా పెరుగుదలను కలిగించే కణజాలం? ( )

A) అగ్రవిభాజ్య కణజాలం **B)** పార్శ్వ విభాజ్య కణజాలం

C) బెరడు కణజాలం **D)** మధ్యస్థ విభాజ్య కణజాలం

29. కొవ్వు పదార్థాలను నిలవచేసే కణజాలం ( )

A) కొలెస్టరాల్ **B)** అసంతృప్త కొలెస్టరాల్ **C)** ఎడిపోజ్ **D)** లిగమెంట్

30. పువ్వుల పరిమళం మనకు చేరే ప్రక్రియ. ( )

A) వ్యాపనం **B)** ద్రవాభిసరణ **C)** వడపోత **D)** బాష్పోత్సేకం

31. కింది వాటిలో కోరల్‌రీఫ్‌గా ఏర్పడేవి ( )

A) హైడ్రా **B)** జెల్లీఫిష్ **C)** పగడాలు **D)** ప్రవళాలు

32. కంటిలో రొడాప్సిన్‌ను కలిగి ఉన్న కణాలు ( )

A) దండాలు **B)** శంఖువులు **C)** కంటిపాప **D)** రెటీనా

33. క్రింది a, b వాక్యాలు పరిశీలించండి. ( )

a. పాములు బుసలుకొట్టడం మనల్ని భయపెట్టడానికే

b. టాస్మేనియన్ డెవిల్ శరీరం నుంచి దుర్వాసన వెదజల్లును

A) a, b రెండూ సత్యము **B)** a సత్యము, b అసత్యము

C) a అసత్యము, b సత్యము **D)** a, b రెండూ అసత్యము

SUMMATIVE ASSESSMENT- III

MODEL QUESTION PAPER

BIOLOGICAL SCIENCE

Class: IX **Marks : 40**

Time: 2hrs. 30 min.

Time allotted to read the question paper : 15 min.

PART- A

SECTION - I

(4 × 1 = 4 Marks)

(i) Answer all the questions

(ii) Each question carries ONE Marks.

1. How do monocots differ from dicots?
2. What will happen to a marine fish if kept in fresh water aquarium? Give at least one reason.
3. In what way tagging is useful to study animal behaviour?
4. If all the plants in a pond die, what consequences will be faced by the animals?

SECTION - II

(5 × 2 = 10 Marks)

(i) Answer all the questions

(ii) Each question carries TWO Marks.

5. What special adaptations can be seen in the following organisms?
   a) Mangrove trees b) camel c) Dolphin d) Plankton
6. What question will you ask a doctor about commonly faced eye diseases when you get a chance to call on him?
7. Write the procedure to prepare a semi-permeable membrane in your school lab, that you have already done?
8. Prepare a table of your own or fill the following table describing land pollution and its effects.

Sl. No.	Pollutant	ill effects

9. What methods would you suggest if you wish to conserve electricity?

SECTION - III

(4 × 4 = 16 Marks)

(i) Answer all the questions

(ii) Each question carries FOUR Marks.

10. Rajayya's Agriculture field faces a scaree rain and less water availability. Which types of crop has to be grown by him. Prepare a report that suits him with suggestive methods.

(or)

Prepare a list of incidences where diffusion occurs?

11. Write general characters that you observer in a) PISCES b) AMPHIBIANS c) AVES

(or)

You commonly observe a number of frogs during rainy season in a near by pond. But you wonder to see their number less in summer. Why ? How the number increase again after rainy season.

12. How does the rubber flap help you to conduct an experiment to test audibility?

(or)

Suma cuts a potato as shown in the figure below. Explain what experiment she going to conduct and its procedure.

13. Draw a neat labelled diagram of the skin. Explain the structure and function of the gland present in it.

(or)



a) Name the diagram b) Label its parts

c) What are the components of the cell wall?

d) In what way two neighbour cells are attached with each other.

Part - B
SECTION - IV

(20 × ½ = 10 Marks)

(i) Answer all the questions

(ii) Each question carries ½ Mark.

14. This blood group can donate blood to every one. ( )
A) A B) AB C) O D) B

15. Match the following ( )

a) Nucleus ( ) 1. Virchow
b) Cell ( ) 2. Hook
c) New Cells ( ) 3. Robert Brown

A) a-1, b-2, c-3 B) a-2, b-3, c-1 C) a-3, b-2, c-1 D) a-3, b-1, c-2

16. Classification of organisms starts with domain and ends with ( )
A) family B) genus C) organism D) species

17. You came to know that CO_2, Methane, Co are the prime factors of ozone layer depletion. Apart from this another chief component responsible for it is ( )
A) O_2 B) Chloriflouro Carbon C) H_2S D) Radiation

18. What would happen if we don't follow crop rotation method? ( )
A) Land fertility increases B) yield will be more
C) Soil fertility decreases D) No change occurs

19. Observe the following sentences ( )
a) Kangaroo rat can live without drinking water throughout its life.
b) Sand grouse, carries water in its crop.
A) a, b both are true B) a true, b false
C) a false, b true D) a, b both are false

20. An example for genetically modified food ( )

1. Maize 2. Bt. Cotton 3. Bt Brinjal 4. Bt Chilly
A) only 1 is true B) 1, 2, 3 are true C) 3, 4 are true D) 2, 3 are true

21. ( )

1	2	3	4
Azatobacter	Mico Rhicce	Pencillium	Diatom

Identify the bacteria in the above table

A) 2 B) 2 C) 3 D) 4

22. What would happen if farmers don't test soil of their agriculture field ? ( )

A) Unaware of the soil nature B) Can't cultivate

C) Yielding will be less D) Can't supplement the soil

23. The scientific study of animal behaviour is ( )

A) Ethology B) Ecology C) Histology D) Animal Biology

24. Math the following ( )

a) Conditioning ( ) 1. Duck and Ducklings

b) Imitation ( ) 2. Dog and Saliva

3. Imprinting ( ) 3. Chimpanzee and fruits

A) a-2, b-3, c-1 B) a-3, b-1, c-2 C) a-1, b-2, c-3 D) a-1, b-3, c-2

25. If a man tastes an extreme salty food, then ( )

A) He learns eating salty food

B) He likes eating salty food

C) He dislikes eating salty food

D) He can't recognise the lesser salty food

26. This Vitamin is helpful for eye ( )

A) Vitamin-A B) Vitamin-B C) Vitamin-D D) Vitamin-C

27. The Rheo leaf is used in lab for the observation ( )

A) Stomata B) Plasma membrane C) Epiderm D) Vascular bundle

28. This tissue present around the edges in a lateral manner and giving rise to growth in the girth of stem ( )

A) Apical meristem B) Lateral meristem

C) Ground tissue D) Cambium

29. One smell flowers, because of ( )

A) He eats more and plays more

B) He eats less and plays less

C) He eats more and play s less

D) He eats less and plays more

30. We smell flowers, because of ( )

A) Diffusion B) Osmosis C) Filtration D) Transpiration

31. These colonies make a reef ( )

A) Hydra B) Jelly fish C) Corals D) Diatom

32. Rhodopsin is present in ( )

A) Rods B) Cones C) Pupil D) Retina

33. Read the following statements carefully ( )

a) Snakes hiss only to scare us

b) Tasmania Devil evolves a bad smell

A) a, b bots are true B) a-true, b-false

C) a-false, b-true D) a, b both are false

సంగ్రహణాత్మక మూల్యాంకనం - III

మాదిరి ప్రశ్నా పత్రం

తరగతి : 9

(భౌతిక - రసాయన శాస్త్రాలు)

సమయం: 2:30 ని. **గరిష్ఠ మార్కులు: 40**

SECTION - I

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు **4×1 = 4 మా.**

1. ఉపాధ్యాయుడు మీతో కొన్ని భౌతికరాశులైన స్థానభ్రంశం, వేగం, వడి, కాలంలను గురించి వివరించి వాటిని సదిశరాశులు, అదిశరాశులుగా గుర్తించమన్నాడు. అప్పుడు నీవు ఎలా వేరుచేసి రాస్తావో తెల్పండి. (AS_1)

2. రవి, రాము గురుత్వాకర్షణబలాలను గురించి చర్చించుకొనే సందర్భంలో రవి రాముతో భూమి ఉపరితలంపై గురుత్వ త్వరణం 9.8మీ/సె^{2} వుంటుంది అని చెప్పాడు. భూకేంద్రం వద్ద ఎంత వుంటుంది అని అడిగాడు. అప్పుడు రాము చెప్పిన సమాధానాన్ని ఊహించి రాయండి. (AS_2)

3. సిరాలోని అనుఘటకాలను వేరుచేయడానికి నీవు ఏ పద్ధతిని సూచిస్తావు? (AS_3)

4. నీవు నిత్యజీవితంలో పాస్కల్ నియమాన్ని ఎక్కడ పరిశీలిస్తావు? (AS_6)

SECTION - II

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు **5×2 = 10 మా.**

5. 4 సెకన్ల కాలంలో ఒక క్రీడాకారుడు 36 మీటర్లు దూరం పరుగెడుతూ వుంటే, అతని సరాసరి వడి ఎంత? (AS_1)

6. బస్టాండును సమీపిస్తున్న బస్సు వేగంలో మార్పును గమనించిన ఒక విద్యార్థి మదిలో బస్సు త్వరణానికి సంబంధించి ఎలాంటి ప్రశ్నలు ఉదయిస్తాయో, ఊహించి రాయండి. (AS_2)

7. ఇచ్చిన ఇనుప ముక్కను నీటిపై తేలేటట్లుగా నీవు ఎలా చేయగలవు? (AS_3)

8. మూలక పరమాణువులకు శాస్త్రవేత్తలు సంకేతాలు నిర్ణయించి వుండకపోతే నీవు ఎదుర్కొనే సమస్యలు ఏమిటి? (AS_6)

9. ఘనపదార్థాలలో అణువులు చాలా దగ్గరగా వుంటాయి. ద్రవపదార్థాల్లో కూడా అణువులు అలాగే వుంటాయా? నీవు ఎలా వివరిస్తావు? (AS_3)

SECTION - III

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు **4×4 = 16 మా.**

10. నూటన్ గమన నియమాలను తెల్పి, ఏదైనా ఒక నియమానికి ఒక ఉదాహరణనివ్వండి. (AS_1)

(లేదా)

సాంద్రత, సాపేక్ష సాంద్రతల గురించి రాసి, వాటికి ప్రమాణాలు (S1పద్ధతిలో) రాయండి.

11. పరమాణు నిర్మాణాన్ని వివరించిన జాన్ డాల్టన్ నుండి సోమర్‌ఫెల్డ్ వరకు గల శాస్త్రవేత్తలలో ఒక శాస్త్రవేత్త చరిత్ర గురించి తెల్పండి (AS_4)

(లేదా)

అణువుల పరమాణుకత గురించి నీవు సేకరించిన సమాచారం రాయండి.

12. ఎ) తరంగదైర్ఘ్యం, పౌనఃపున్యాలను నిర్వచించండి.

బి) ఒక ధ్వని వేగం 340 మీ/సె మరియు దాని తరంగదైర్ఘ్యం 5 మీ. అయిన పౌనఃపున్యం ఎంత? (AS_1)

(లేదా)

ఎ) ఇగురుట అనగానేమి? ఇగురుటను ప్రభావితం చేయు అంశాలేవి?

బి) 27°C ఉష్ణోగ్రతను కెల్విన్‌మానంలోకి మార్చుము.

13. రెండు లేదా అంతకంటే ఎక్కువ మిశ్రణీయద్రవాల యొక్క బాష్పీభవన స్థానాలలో వ్యత్యాసం 25°C కంటే తక్కువగా వుంటే, వాటిని వేరుచేయడానికి ఏపద్ధతిని వాడతారు? ఆ పద్ధతిని చూపు పటం గీయండి. (AS_5)

(లేదా)

స్వేచ్ఛాపతన, వస్తు పటమును గీయండి.

ఆ స్వేచ్ఛాపతన వస్తువు తన మార్గంలో ఏ నిత్యత్వనియమాన్ని పాటిస్తుందో తెల్పండి.

PART - B

మార్కులు : 10

ఈ కింది వాటికి సరియైన సమాధానాలు గుర్తించండి.

1. ఘనస్థితి నుండి అయోడిన్ నేరుగా వాయుస్థితిలోనికి మారే ప్రక్రియ ( )

A) ద్రవీభవనం **B)** మరుగుట **C)** ఉత్పతనం **D)** ఘనీభవనం

2. పెరుగు నుండి వెన్నను వేరుచేయడానికి వాడు పద్ధతి ( )

A) స్వేదనం **B)** అంశికస్వేదనం **C)** భాష్పీభవనం **D)** అపకేంద్రయంత్రం

3. నీటి అణుభారం ..... (గ్రాములలో) ( )

A) 18 **B)** 16 **C)** 3 **D)** 2

4. ఈ క్రింది వానిలో పరమాణువులో వుండే కణాలు ( )

A) ఎలక్ట్రానులు **B)** ప్రోటానులు **C)** న్యూట్రానులు **D)** పైవన్నియు

5. కింది వాటిలో సరియైనది ( )

A	B
1. సోడియం	(a) K
2. సల్ఫర్	(b) S
3. పొటాషియం	(c) Na

A)) 1-a, 2-b, 3-c **B)** 1-c, 2-b, 3-a **C)** 1-b, 2-c, 3-a **D)** 1-a, 2-c, 3-b

6. 1) $V = u+at$

2) $S = Ut + \frac{1}{2}at^2$

3) $V^2 - u^2 = 2as$

పై వాటిలో సమత్వరంణంలో వుండే వస్తువు చలన సమీకరణాలు ( )

A) 1, 2 **B)** 2, 3 **C)** 1, 3 **D)** 1, 2, 3

7. ద్రవ్యరాశి, వేగాల లబ్ధము ( )

A) ద్రవ్యవేగం **B)** ప్రచోదనం **C)** త్వరణం **D)** బలం

8. బలానికి SI ప్రమాణం ( )

A) న్యూటన్ **B)** డైన్ **C)** ఎర్గ్ **D)** జౌల్

9. 1) ఆర్కిమెడీస్‌సూత్రం
2) పాస్కల్‌సూత్రం
3) బాయిల్ సూత్రం

పై సూత్రం ప్రకారం ఒక వస్తువు ద్రవంలో మునిగివున్నప్పుడు అది కోల్పోయిన బరువు, అది తొలగించబడిన ద్రవం బరువుకు సమానం ( )

A) 1 **B)** 2 **C)** 3 **D)** 1, 2, 3

10. ఒక వస్తువుపై 5 న్యూటన్లు బలం ప్రయోగించి 3 మీటర్లు దూరం కదిలించినపుడు దానిపై జరిగేపని.( )

A) 5J **B)** 15J **C)** 3J **D)** 8J

11. ఈ కింది వానిలో ఏది త్వరణం భావనకు సంబంధించిన ప్రశ్న ( )

A) సమవేగంలో వుండే వస్తువుకు త్వరణం వుంటుందా?

B) వేగంలో మార్పు వుండే వస్తువుకు త్వరణం వుంటుందా?

C) సమవడిలో వుండే వస్తువుకు త్వరణం వుంటుందా?

D) నిశ్చల స్థితిలో వుండే వస్తువుకు త్వరణం వుంటుందా?

A) (0, 4), B) (5, 0), C) (-3, -2), D) (2, -13), E) (2, 3), F) (0, -8), G) (-3, 0), H) (-3, 4), I) (0, 6), J) (-6, 0), K) (2, 8), L) (-3, 2)

(or)

In ΔABC, AB = 6.5 cm, BC = 7.2 cm and $\angle A = 60^o$. Construct ΔABC and also construct circumcirle for that ΔABC.

MODEL QUESTION PAPER
SUMMATIVE ASSESSMENT-3

Time : 2 hrs. 45 min **Parts - A & B** **Max. Marsk : 40**

Time : 30 min **PART - B** **Max. Marks : 10**

Instructions : 1. Part B questions should be written in the question paper only.
2. Write capital letter of the most relevant answer in the brackets given.
3. Every question carries 1/2 mark.
4. Overwriting and corrections are not valued.

1. Which of the following is on $\overline{OY}$ in graph [ ]
A) (4, 0) B) (0, 0) C) (-3, 0) D) (-3, -2)

2. If an exterior angle and its adjacent angle in the triangle are in the ratio of 5:4, and the opposite interior angles are in the ratio of 1:4, then the triangle is [ ]
A) Isosceles B) Equilateral C) Right triangle D) Scalene

3. If x > 0, y < 0 then (-x, y) lies in [ ]
A) Q B) Q_2 C) Q_3 D) Q_4

4. Median of 2, 5, 3, 7, x is 4 then x = [ ]
A) 2 B) 3 C) 4 D) 5

5. Which of the following points absessa is more than its ordinate by 2. [ ]
A) (-4, 2) B) (2, 4) C) (-1, 1) D) (1, -1)

6. If 6, 7, 8, 9, 10, 6, 7, 10, 7, 6, 7, 9, 7, 6 are the sizes of shoes, then mode is [ ]
A) 6 B) 7 C) 9 D) 10

7. In a ΔABC AB > BC > AC then the smallest angle in the triangle is [ ]
A) ∠A B) ∠B C) ∠C D) ∠A and ∠C

8. The diagonal Cross section of a cube is [ ]
A) Square B) Rectangle C) Rhombus D) Circle

9.

Test Scores	91-100	81-90	71-80	61-70
Greater than Cumulative frequency	20	14	5	2

A) 91-100 B) 81-90 C) 71-80 D) 61-70

10. From the adjacent figure the value of x^o
A) 50° B) 40° C) 80° D) 100°



11. When the number of observation 'n' is odd, then the median is which observation [ ]

A) $\left(\frac{n}{2}+1\right)^{th}$ B) $\left(\frac{n+1}{2}\right)^{th}$ C) $\left(n+\frac{1}{2}\right)^{th}$ D) $\left(\frac{n}{2}-1\right)^{th}$

12. If $\overleftrightarrow{PQ} \parallel \overleftrightarrow{RS}$ in the given figure then the true statement is [ ]



A) $\overleftrightarrow{AD} \parallel \overleftrightarrow{BE}$ B) $\overleftrightarrow{CF} \parallel \overleftrightarrow{AD}$

C) $\overleftrightarrow{BE} \parallel \overleftrightarrow{CF}$ D) $\overleftrightarrow{BE} \perp \overleftrightarrow{CF}$

13. In ΔABC ∠A = 70°, $\overrightarrow{BE}$, $\overrightarrow{CF}$ are the bisectors of ∠B and ∠C meets at O. Then ∠BOC = [ ]

A) 80° B) 90° C) 115° D) 125°

14. Mean of first 10 whole numbers [ ]

A) 5.5 B) 4.5 C) 5 D) 6.5

15. Which of the following represents mean through deviation method. [ ]

A) $\bar{x}=\frac{\Sigma x_i}{n}$ B) $\bar{x}=\frac{\Sigma f_i x_i}{\Sigma f_i}$ C) $\bar{x}=A+\frac{\Sigma f_i d_i}{\Sigma f_i}$ D) $\left(\frac{n}{2}\right)^{th}$

16. The lower boundaries of two successive classes are 19.5, 29.5, 39.5 then the class interval is [ ]

A) 10 B) 11 C) 10.5 D) 11.5

17. The probability of winning a prize is [ ]

A) 0 B) $\frac{1}{2}$ C) 2 D) 1

18. Which of the following represents 'Angles opposite to equal sides are equal [ ]

A) 

B)

C)

D)

19. From the adjacent figure x is [ ]



A) 50° B) 130°

C) 100° D) 80°

20. If probability of a certain event A is p(A) = x then p^1(A) is [ ]

A) $\frac{1}{x}-1$ B) $1-\frac{1}{x}$ C) $\frac{1}{x}$ D) 1 - x

మాదిరి ప్రశ్నాపత్రము

సంగ్రహణాత్మక మూల్యాంకనం-3

తరగతి : 9 **గణితం - PAPER-II**

కాలము : 2 గం. 45 ని. **పార్టు - A & B** **గరిష్ట మార్కులు : 40**

పార్టు - A **గరిష్ట మార్కులు : 28**

సూచనలు :
1. అన్ని ప్రశ్నలను పూర్తి అవగాహనతో చదవవలెను.
2. పార్టు-A నందు ఇవ్వబడిన ప్రశ్నలను మీకివ్వబడిన సమాధాన పత్రములయందు వ్రాయవలెను.
3. పార్టు-A నందు మూడు విభాగాలు కలవు.
4. మొదటి రెండు విభాగాలలో ఇవ్వబడిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలివ్వవలెను. మూడవ విభాగమునందు Internal Choice మాత్రమే కలదు.
5. ప్రతీ ప్రశ్న యొక్క సమాధానానికి తగిన వివరణ ఇవ్వవలెను.

సెక్షన్ - I

గమనిక : ఈ విభాగం నందు నాలుగు ప్రశ్నలు ఇవ్వబడినవి. (4 మార్కులు)
ప్రతీ ప్రశ్నకు 1 మార్కు కేటాయించబడినది.



1. ప్రక్క పటంలో $\angle BAC = 40^o$, 'x' విలువను కనుగొనండి. 'o' వృత్త కేంద్రం.

2. రెండు నాణెములను ఒకేసారి ఎగురవేసినపుడు రెండూ బొమ్మలు పడుటకు గల సంభావ్యత ఎంత?

3. క్రింది ఇవ్వబడిన పౌన:పున్య విభాజన పట్టికనుండి మార్కులవారీగా పౌన:పున్య పట్టిక తయారుచేయుము.

మార్కులు	5	6 వరకు	7 వరకు
విద్యార్థుల సంఖ్య	5	11	19

4. ఒక సమాంతర చతుర్భుజంలోని ఎదురెదురు కోణములు వరుసగా $(3x-2)^o$ మరియు $(x+48)^o$ అయిన సమాంతర చతుర్భుజంలోని అన్ని కోణములను కనుగొనండి.

సెక్షన్ - II

గమనిక : ఈ విభాగం నందు ఐదు ప్రశ్నలు ఇవ్వబడినవి. అన్ని ప్రశ్నలకు సమాధానమివ్వవలెను. ప్రతీ ప్రశ్నకు 2 మార్కులు కేటాయించబడినది. (10 మార్కులు)



5. ΔABC లో $\angle B = 90^o$, $AD = DC$, $AB = BC$ మరియు $AB = 12cm$. అయిన ΔABD వైశాల్యాన్ని కనుగొనండి.



6. ప్రక్క పటంలో $\overline{AB}, \overline{CD}$ లు 'p' వద్ద సమద్విఖండన చేసుకుంటాయి. అయిన $\Delta APC \cong \Delta BPD$ అని నిరూపించండి.

7. వర్గీకృత దత్తాంశానికి అంకమధ్యమము కనుగొనడానికి ఉపయోగించే సూత్రాన్ని వ్రాసి అందలి పదాలను వ్యక్తపరచండి.

8. 'సంభావ్యత' ను నిజీవితంలో ఉపయోగపడే సందర్భాలను రాయండి.

9. క్రింది వాక్యాలను తృప్తిపరచే బిందునిరూపకాలను వ్రాయండి.

   i) A బిందువు X-అక్షం నుండి 5 యూనిట్ల దూరంలో, Y-అక్షంనుండి 3 యూనిట్ల దూరంలో ఉంటూ మొదటి పాదంలో గల బిందువు Q_1.

   ii) B బిందువు X-అక్షం నుండి 3 యూనిట్ల దూరంలో, Y-అక్షం నుండి 5 సెం.మీ. దూరంలో ఉంటూ రెండవ పాదంలో గల బిందువు Q_2.

SECTION - III

(16 మార్కులు)

గమనిక : 1. ఈ విభాగంలో 4 ప్రశ్నలు కలవు. ప్రతీ ప్రశ్నకు అంతర్గత ఐచ్ఛికత (Internal choice) కలదు. ఏదో ఒక ప్రశ్నకు మాత్రమే సమాధానమివ్వవలెను.

2. ప్రతీ ప్రశ్నకు 4 మార్కులు కేటాయించడమైనది.

10. క్రికెటర్లు, వారు చేసిన పరుగులు క్రింద పట్టికలో ఇవ్వబడినవి. ఈ దత్తాంశానికి 'విచలన పద్ధతి' (Deviation) లో అంకమధ్యమము కనుగొనండి.

చేసిన పరుగులు (సెంచరీల సంఖ్య)	5	10	15	20	25
క్రికెటర్ల సంఖ్య	56	23	39	13	8

(లేదా)

ΔABC లో $\overline{AB}$ మరియు $\overline{AC}$ ల పై బిందువులు D మరియు E. $\overline{AD} = \frac{1}{4}\overline{AB}$, $\overline{AE} = \frac{1}{4}\overline{AC}$, DE = 2 సెం.మీ అయితే $\overline{BC}$ విలువను కనుగొనండి.

11. సమాంతర చతుర్భుజంలో రెండు కర్ణాలు నాలుగు సమాన వైశాల్యాలు గల త్రిభుజాలు ఏర్పరచునని నిరూపించండి.

(లేదా)

ఒక సంచిలో 5 ఆకుపచ్చ, 3 నీలం, 2 ఎరుపు మరియు 2 పసుపు బంతులు కలవు. సంచి నుండి ఒక బంతిని యాదృచ్ఛికంగా తీయగా

a) అన్ని రంగుల బంతులు రావడానికి గల పర్యవసానాలు సమసంభవమా? వివరించండి.

b) అన్ని పర్యవసానాల సంభావ్యతల మొత్తం ఎంత? ఏమి గమనించారు?

12. ప్రక్క పటంలో PQ = RS మరియు $\angle ORS = 48^o$
అయిన $\angle OPQ$ మరియు $\angle ROS$ లను కనుగొనండి.



(లేదా)

ప్రక్క పటంలో AB = BC మరియు AC = CD.
అయిన $\angle BAD$ మరియు $\angle ADB$ ల నిష్పత్తిని కనుగొనండి.



13. గ్రాఫ్ కాగితంలో క్రింది నిరూపక బిందువులను గుర్తించండి. ఏయే బిందువులు ఒకే రేఖపై కలవో తెలపండి.

A) (0, 4)	B) (5, 0)	C) (-3, -2)	D) (2, -13)	E) (2, 3)	F) (0, -8)
G) (-3, 0)	H) (-3, 4)	I) (0, 6)	J) (-6, 0)	K) (2, 8)	L) (-3, 2)

(లేదా)

AB = 6.5 సెం.మీ, BC = 7.2 సెం.మీ మరియు $\angle A = 60^o$ కొలతలతో త్రిభుజం ΔABC ను నిర్మించి, దానికి పరివృత్తాన్ని నిర్మించండి.

మాదిరి ప్రశ్నాపత్రము

సంగ్రహణాత్మక మూల్యాంకనం-3

తరగతి : 9 **గణితం - PAPER-II**

పార్టు - B **గరిష్ట మార్కులు : 10**

సూచనలు :
1. పార్టు-B ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలకు వాటికెదురుగా ఇవ్వబడిన బ్రాకెట్లయందు ఆంగ్ల అక్షరాలలో పెద్ద అక్షరాలను A, B, C, D లను ఉంచవలెను.
2. ప్రతీ ప్రశ్నకు 1/2 మార్కు కేటాయించడమైనది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానలివ్వవలెను.
4. కొట్టివేతలు, దిద్దివేతలు మూల్యాంకనం చేయబడవు.

1. క్రింది వానిలో గ్రాఫ్‌లో $\overline{OY}$ పై ఉండు బిందువు [ ]
A) (4, 0) B) (0, 0) C) (-3, 0) D) (-3, -2)

2. ఒక త్రిభుజంలో బాహ్యకోణం, దాని ఆసన్నకోణములు 5:4 గాను, అంతరాభిముఖ కోణాలు 1:4 గాను ఉండిన ఆ త్రిభుజం [ ]
A) సమద్విబాహు B) సమబాహు C) లంబకోణ త్రిభుజం D) విషమబాహు

3. $x > 0$, $y < 0$ అయిన $(-x, y)$ ఉండు పాదం [ ]
A) Q B) Q_2 C) Q_3 D) Q_4

4. 2, 5, 3, 7, x ల మధ్యగల 4 అయిన x విలువ ఎంత? [ ]
A) 2 B) 3 C) 4 D) 5

5. క్రింది వానిలో x-నిరూపకం, y-నిరూపకం కన్నా రెండు ఎక్కువగా ఉన్నది [ ]
A) (-4, 2) B) (2, 4) C) (-1, 1) D) (1, -1)

6. బూట్ల జతల సైజులు వరుసగా 6, 7, 8, 9, 10, 6, 7, 10, 7, 6, 7, 9, 7, 6 అయిన బహుళకం
A) 6 B) 7 C) 9 D) 10 [ ]

7. ΔABC లో $\overline{AB} > \overline{BC} > \overline{AC}$ అయిన అతి చిన్నకోణం [ ]
A) $\angle A$ B) $\angle B$ C) $\angle C$ D) $\angle A$, $\angle C$

8. సమఘనమును కర్ణం వెంబడి అడ్డుగా కోసిన ఆ తలం యొక్క ఆకారం [ ]
A) చతురస్రం B) దీర్ఘచతురస్రం C) సమచతుర్భుజం D) వృత్తం

9.

చేసిన పరుగులు	91-100	81-90	71-80	61-70
ఆరోహణసంచిత పౌన:పున్యం	20	14	5	2

A) 91-100 B) 81-90 C) 71-80 D) 61-70

10. ప్రక్క పటంలో $\angle A = 50^o$, OA = OB అయిన x^o విలువ ఎంత?



A) 50° B) 40° C) 80° D) 100°

11. దత్తాంశంలో పరిశీలనల సంఖ్య 'n' బేసిసంఖ్య అయితే మధ్యగతం [ ]

A) $\left(\frac{n}{2}+1\right)^{th}$ వ విలువ B) $\left(\frac{n+1}{2}\right)^{th}$ వ విలువ C) $\left(n+\frac{1}{2}\right)^{th}$ వ విలువ D) $\left(\frac{n}{2}-1\right)^{th}$ వ విలువ

12. ప్రక్కపటంలో $\overleftrightarrow{PQ} \parallel \overleftrightarrow{RS}$ క్రింది వాటిలో ఏది సత్యం [ ]



A) $\overleftrightarrow{AD} \parallel \overleftrightarrow{BE}$ B) $\overleftrightarrow{CF} \parallel \overleftrightarrow{AD}$

C) $\overleftrightarrow{BE} \parallel \overleftrightarrow{CF}$ D) $\overleftrightarrow{BE} \perp \overleftrightarrow{CF}$

13. In ΔABC లో $\angle A = 70^o$, $\overrightarrow{BE}$, $\overrightarrow{CF}$ లు వరుసగా $\angle B$ మరియు $\angle C$ ల యొక్క కోణసమద్విఖండన రేఖలు O వద్ద ఖండించుకొన్నవి. అయిన $\angle BOC$ = ... [ ]

A) 80° B) 90° C) 115° D) 125°

14. మొదటి 10 పూర్ణాంకాల సగటు ..... [ ]

A) 5.5 B) 4.5 C) 5 D) 6.5

15. విచలన పద్ధతిలో అంకమధ్యమం కనుగొనుటకు సూత్రం [ ]

A) $\bar{x} = \frac{\Sigma x_i}{n}$ B) $\bar{x} = \frac{\Sigma f_i x_i}{\Sigma f_i}$ C) $\bar{x} = A + \frac{\Sigma f_i d_i}{\Sigma f_i}$ D) $\left(\frac{n}{2}\right)^{th}$

16. మూడు వరుస తరగతుల యొక్క దిగువ హద్దులు వరుసగా 19.5, 29.5, 39.5 అయిన పౌన:పున్యం

A) 10 B) 11 C) 10.5 D) 11.5 [ ]

17. ఒక బహుమతిని గెలుచుటకు గల సంభావ్యత [ ]

A) 0 B) $\frac{1}{2}$ C) 2 D) 1

18. ఈక్రింది పటాలలో "సమానభుజాల కెదురుగా ఉండే కోణాలు సమానం" అన్న వాక్యానికి ప్రాతినిధ్యపరిచే పటం [ ]

A) 

B)

C)

D)

19. ప్రక్క పటంలో x విలువ [ ]



A) 50° B) 130°

C) 100° D) 80°

20. A అనే ఘటన యొక్క సంభావ్యత p(A) = x అయిన $p^1(A)$ = [ ]

A) $\frac{1}{x}-1$ B) $1-\frac{1}{x}$ C) $\frac{1}{x}$ D) 1 - x

SOCIAL STUDIES

Sl. No.	Academic Standards	భారత్వం	Essay	S.A.	V.SA.	Objective Type	Marks
1	విషయావగాహన	40%	–	3	2	16	16
2	ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి అర్థంచేసుకుని వాఖ్యానించడం	10%	1				4
3	సమాచార నైపుణ్యాలు	15%	1	1			6
4	సమకాలీన అంశాలపై ప్రతిస్పందన / ప్రశ్నించడం	10%	1				4
5	పటనైపుణ్యాలు	15%	1		1	2	6
6	ప్రశంశ, సున్నితత్వం	10%		1	1	2	4
మొత్తం		**100%**	**4**	**5**	**4**	**20**	**40**

SUMMATIVE ASSESSMENT - 3
MODEL QUESTION PAPER
SOCIAL STUDIES
PART-A

Class : IX **Time: 2.45 Hrs.**

Marks: 30

సూచన: ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడింది

SECTION - I (Marks - 16)

1) క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4 × 4 = 16 మార్కులు**

2) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు

1. క్రింది పేరాను చదవండి.

" గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలం పుపొరలు కొట్టుకుపోతున్నాయి. ఇలా క్రమక్షయం జాగడం వల్ల సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి," – క్రమక్షయం అనే భావన గురించి, దాని పరిణామాలు, నివారణ చర్యలపై వ్యాఖ్యానించండి.

(లేదా)

" రవి తన పొలంలో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకుని బ్యాంకు వద్దకు ఋణంకోసం వెళ్ళాడు. బ్యాంకు వారు రవిపాసు పుస్తకాలను బ్యాంకులో పెట్టుకుని ఋణం మంజూరు చేశారు."
– వాణిజ్యబ్యాంకు ప్రజలకు ఏవిధంగా సహాయపడుతున్నాయో వ్యాఖ్యానించండి.

2. 1991 నుండి 2010 వరకూ కొన్ని ప్రధాన తరగతులలో వివిధ సేవా కార్యకలాపాలలో పనిచేసే వారి సంఖ్యను లక్షలలో ఈ క్రింది పట్టిక చూపుతుంది. ఈపట్టికను జాగ్రత్తగా చదివి క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

సేవా రంగ కార్యకలాపము	ప్రభుత్వఉద్యోగాలు		ప్రైవేటుఉద్యోగాలు	
	1991	**2010**	**1991**	**2010**
టోకు, చిల్లర వర్తకము.	1.5	1.7	3.0	5.1
రవాణా, గిడ్డంగులు,సమాచార రంగం	30.3	25.3	0.5	1.7
విత్త, భీమా సంస్థలు, స్థిరాస్థి వ్యాపారం మొదలైనవి	11.9	14.1	2.5	15.5
సామాజిక, సాంఘిక, వ్యక్తిగత సేవలు	92.3	90.5	14.9	21.4

ఎ) ఏసేవా కార్యకలాపం 2010లో అత్యధిక ఉద్యోగితను కల్పించింది.

బి) గతకొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగాలు పెరిగాయా?తగ్గాయా?

సి) సేవారంగ కార్యకలాపాలేవి?

డి) విత్త, భీమా సంస్థలు, స్థిరాస్థి వ్యాపారం మొ,,గు వాటిలో ప్రైవేటు ఉద్యోగాలు 1991 నుంచి 2010కి ఎంత పెరిగింది?

(లేదా)

విద్యుత్ ఉత్పత్తి (బిలియన్ KWH)		
క్ర.సం.	**సంవత్సరం**	**ఉత్పత్తి**
1	1970–71	56
2	1980–81	111
3	1990–91	264
4	2000–01	499
5	2010–11	811

పైపట్టికలోని సమాచారం ఆధారంగా ఒక బార్ గ్రాఫ్‌ను గీయండి.

3. ఎడారుల విస్తరణకు మానవ జీవన విధానం ఏవిధంగా కారణమౌతున్నది? లేదా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడాన్ని మీరు వార్తాపత్రికలు, టీవీల ద్వారా తెలుసుకుని ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొంటే బావుంటుందని నీవు భావిస్తావు?

4. మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

ఎ) నొయిడా

బి) విశాఖపట్టణం

సి) భిలాయ్ ఇనుము ఉక్కుకర్మాగారం

డి) లక్షదీవులు

(లేదా)

ఎ) పశ్చిమబెంగాల్

బి) ఆంధ్రప్రదేశ్‌లో అభ్రకం దొరికే ప్రదేశం

సి) రూర్కెలా ఉక్కు కర్మాగారం

డి) అరేబియా సముద్రము

SECTION - II (Marks - 10)

1) క్రింది ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 2 = 10 మార్కులు**

2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు

5. జీవులను ఒక ప్రత్యేకమైన జీవారవణంగా వర్ణిస్తారు. ఎందుకు?

6. కనీస మద్దతు ధర (MSP) అంటే ఏమిటి?

7. స్థానిక కాలం – ప్రామాణిక కాలం మధ్యగల తేడాలు వివరించండి.

8. కింద ఇవ్వబడిన చిత్రాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.



వివిధ వనరుల ద్వారా గ్రామీణ కుటుంబాలకు అందుతున్న రుణాలు - 2003

ఎ) 2003వ సంవత్సరంలో వాణిజ్య బ్యాంకులు గ్రామీణ కుటుంబాలకు ఎంత శాతం ఋణాన్ని అందిస్తున్నాయి?

బి) 2003వ సంవత్సరంలో గ్రామీణ కుటుంబాలకు అత్యధికంగా ఋణ సౌకర్యాన్ని కలిగిస్తున్నదెవరు?

9. ప్రపంచం వేడెకటం నుంచి భూతల్లిని కాపాడటం కోసం ఐక్యరాజ్యసమితికి నీవు చేసే సూచనలు రెండింటిని రాయండి.

SECTION - III (Marks - 4)

1) క్రింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు సమాధానాలు రాయండి. **4 × 1 = 4 మార్కులు**

2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

10. ద్రవ్యోల్బణం అనగానేమి?

11. ఆర్.బి.ఐ. ని విస్తరింపుము.

12. అంతరించిపోతున్న అడవులను సంరక్షించుకోవడానికి నీవు తెలిపే రెండు సూచనలు ఏవి?

13. క్రింద ఇవ్వబడిన ప్రపంచ పలకల పటాన్ని పరిశీలించి భారతదేశం ఏపలక (Techtanic Plate) లో కలదో రాయండి.

PART-B

Class : IX **Marks: 10**

సామర్థ్యాలు	విషయావగాహన	ఇ.చ.వ్యా.	స.నై.	స.ప్ర.ప్ర.	ప.నై.	ప్ర.సు.	మొత్తం
ప్రశ్న నం.	5,6,7,10,11& Part-B (1-16)	1	2,8	3	4,13& Part-B (17-18)	9,12& Part-B (19-20)	13& Part-B (20)
మార్కులు							
గ్రేడు							

సూచనలు:

ఎ) సరైన జవాబును బ్రాకెట్టునందు గుర్తించండి. **20×½ = 10 మార్కులు**

బి) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

సి) కొట్టివేతలు,దిద్దడం పరిగణనలోకి తీసుకోబడవు.

1. భారతదేశం ఏఅర్ధగోళంలో ఉంది. ( )

ఎ) పశ్చిమార్ధగోళం బి) ఉత్తరార్ధగోళం సి) దక్షిణార్ధగోళం డి) ఏదీకాదు

2. భారతప్రాయాణిక సమయం ఏరేఖాంశం ఆధారంగా నిర్ణయించారు ( )

ఎ) 82 ½ తూర్పు బి) 82 ½ పడమర సి) 23 ½ ఉత్తరం డి) 23 ½ దక్షిణం

3. క్రిందివానిలో సరైన జతకానిది ( )

ఎ) స్ట్రాంబోలి – సిసిలీ బి) పుజియామా – జపాన్

సి) బారెన్ – భారతదేశం డి) మౌంట్ పీలే – ఫిలిప్పైన్స్

4. 'అట్మాస్' అనే పదం ఈభాషనుండి తీసుకోబడింది. ( )

ఎ) లాటిన్ బి) అరబిక్ సి) గ్రీకు డి) జర్మన్

5. ఎన్ ఎ ఎస్ ఎ ఏదేశానికి చెందిన అంతరిక్ష పరిశోధనా సంస్థ ( )

ఎ) అమెరికా బి) రష్యా సి) భారతదేశం డి) జపాన్

6. స్ట్రాటో ఆవరణం మరియు థర్మో ఆవరణం మధ్యగల పొరను ఏమంటారు ( )

ఎ) ట్రోఫో ఆవరణం బి) ఎక్సో ఆవరణం సి) మిసో ఆవరణం డి) పైవన్నీ

7. ఎ. దేశంలో ద్రవ్య వ్యస్థను పర్యవేక్షించేది రిజర్వుబ్యాంక్

బి. వాణిజ్య బ్యాంకులు రిజర్వుబ్యాంకు నియంత్రణలో పనిచేయవు ( )

ఎ) ఎ, బి రెండూ సత్యాలు బి) ఎ సత్యము, బి అసత్యము

సి) ఎ అసత్యము, బి సత్యము డి) ఎ, బి రెండూ అసత్యాలు

8. BPO అనగా ( )

ఎ) బిజినెస్ ప్రాసెసెస్ ఔట్ సోర్సింగ్ బి) బిజనెస్ ప్రాసెసెస్ ఆన్ లైన్

సి) బిజినెస్ ప్రోగ్రామ్ ఔట్ సోర్సింగ్ డి) భారత్ ప్రాసెసెస్ ఔట్ సోర్సింగ్

9. జతపరచండి ( )

1. క్యోటోప్రోటోకాల్ ఎ) 1854

2. మొదటి నూలుమిల్లు బి) 1966 – 1990

3. హరిత విప్లవం రెండవ దశ సి) 1997

ఎ) 1–ఎ, 2–బి, 3–సి బి) 1–సి, 2–బి, 3–ఎ సి) 1–సి, 2–ఎ, 3–బి డి) 1–బి, 2–ఎ, 3–సి

10. 'అరబికా' ఈపంటకు సంబంధించినది. ( )

ఎ) తేయాకు బి) కాఫీ సి) రబ్బరు డి) పొగాకు

11. కనీస మద్ధతు ధరను నిర్ణయించువారు ( )

ఎ) రైతులు బి) ప్రభుత్వం సి) దళారులు డి) అమ్మకందారులు

12. జనపనార పరిశ్రమ హుగ్లీనదీ తీరం వెంట నులకొల్పబడటానికి గల కారణం

ఎ) జనపనార ఎక్కువగా పండటం బి) తక్కువ ఖర్చుతో జలరవాణా

సి) రోడ్డు, రైలు మార్గాల సౌకర్యాలు డి) పైవన్నియు

13. సంవత్సరం పొడవునా బాగా వర్షాలుకురిసే మండలం ( )

ఎ) భూమధ్యరేఖా మండలం బి) సమశీతోష్ణ మండలం

సి) ధృవ మండలం డి) ఉపధృవ మండలం

14. భూఉపరితలం మీదున్న మంచినీటి శాతం ( )

ఎ) 97.52 బి) 2.75 సి) 0.28 డి) 0.26

15. మహా సముద్రాల సాదారణ లవణీయత శాతం ( )

ఎ) 47 బి) 45 సి) 30 డి) 35

16. గాంధీసాగర్ ప్రాజెక్టుగల రాష్ట్రం ( )

ఎ) గుజరాత్ బి) ఒడిషా సి) పశ్చిమ బెంగాల్ డి) మధ్యప్రదేశ్

17. జీవావరణ సంక్షోభాన్ని అరికట్టడానికి నీవు సూచించే మార్గం ( )

ఎ) మొక్కల పెంపకం బి) అటవీనిర్మూలన

సి) విస్తాపనా వ్యవసాయం డి) ఎక్కువగా క్రిమిసంహారకాల ఉపయోగం

18. ప్రభుత్వం సబ్సిడీల (రాయితీలు) ను ఎవరికి ఇవ్వడం మంచిదని నీవు భావిస్తావు ( )

ఎ) ప్రభుత్వ ఉద్యోగులు బి) ప్రైవేటు ఉద్యోగులు సి) ప్రజా ప్రతినిదులు డి) పేద ప్రజలు



పైన ఇవ్వబడిన భారతదేశ పటాన్ని పరిశీలించి 19,20 ప్రశ్నలకు జవాబులు రాయండి.

19. భారతదేశ పటంలో గుర్తించబడిన ఏరాష్ట్రాలలో వరి ఎక్కువగా పండిస్నారు. ( )

ఎ) 3 మరియు 4 బి) 5 మరియు 6 సి) 1 మరియు 2 డి) 7 మరియు 8

20 పై పటంనందు దక్షిణ భారత దేశంలో బిందువుతో గుర్తించబడిన నగరం. ( )

ఎ) బెంగుళూరు బి) చెన్నై సి) జైపూర్ డి) శ్రీనగర్

SUMMATIVE ASSESSMENT - 3
MODEL QUESTION PAPER
SOCIAL STUDIES - PAPER - II
PART-A&B

Class : IX **Time: 2.45 Hrs.**

Marks: 40

PART-A 30 Marks

సూచన: ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడింది

SECTION - I (Marks - 16)

1) క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతిప్రశ్నకు నాలుగు మార్కులు **4 × 4 = 16 మార్కులు**

1. ఈక్రింది పేరాను చదివి ప్రశ్నకు సమాధానం రాయండి.

" ఇతరదేశాల ప్రజలుగొప్ప కళాకారుల చిత్రకళ, శిల్పాలు భవనాలు చూడాలంటే ఇటలీ వెళ్ళాల్సివచ్చేది. అయితే రాసిన వాటి విషయానికొస్తే ఇటలీరాసినవి ఇతరదేశాలకు వెళ్లాయి. ముద్రణ, సాంకేతిక విజ్ఞానంపై పట్టు సాధించటం 16వశతాబ్దపు మహావిప్లవం."

ప్రశ్న; ముద్రణా సాంకేతిక విజ్ఞానం సాధించిన తరువాత ఐరోపా సమాజంలో వచ్చిన మార్పులపై వ్యాఖ్యానించండి.

(లేదా)

16వ శతాబ్దపు మహా విప్లవం గురించి వ్యాఖ్యానించండి.

2. క్రింది పట్టికను పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ప్రమాద బాధితులు – వయస్సు

వయస్సు	కేసులు	వయస్సు	కేసులు
00.05	24	50–55	207
05.10	58	55–60	138
10.15	40	60–65	113
15–20	152	65–70	57
20.25	345	70–75	49
25.30	380	75–80	13
30.35	254	80–85	12
35.40	294	85–90	0
40.45	226	90–95	0
45.50	215	95–100	0

ఎ) ఏగ్రూపు వయసు వారిపై ఎక్కువకేసులు ఉన్నాయి?

బి) 05–25సం. వారిపై మొత్తం ఎన్నికేసులు నమోదైనాయి?

సి) ప్రమాదకేసులు 85–100 సం.ఎందుకు నమూదుకాలేదు?

డి) 25–30 వయసు వారిపై ఎక్కువకేసులు నమోదవడానికి ఒక కారణం రాయండి.

(లేదా)

ఇ) రోడ్డుప్రమాదాల నివారణకు ఏవైనా రెండు సూచనలు ఇవ్వండి.

యఫ్) 20–50 సం.వారిపై మొత్తం ఎన్నికేసులు నమోదైనాయి?

జీ) ఏఏ గ్రూపుల వారిపై కేసులు నమోదుకాలేదు?

హెచ్)20–40 వయసుల మధ్యమొత్తం ఎన్నికేసులు నమోదైనాయి?

3. బ్రిటీష్ పాలనకు ముందు భారతప్రజలు అడవులను తమ అవసరాలకు మాత్రమే ఉపయోగించుకున్నారు. తర్వాతికాలంలో అడవులను విచ్చలవిడిగా నరికి వేస్తున్నారు. ఇందుకు గల కారణాలు ఏవి?

(లేదా)

పారిశ్రామిక విప్లవకాలంలో కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను పేర్కొనండి. ఈకాలంలో కూడా అటువంటి సమస్యలు ఉన్నాయేమో చర్చించండి.

4. మీకు ఇవ్వబడిన ప్రపంచ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

ఎ) 1. పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన దేశం 2. భారతదేశం 3. మధ్యధరా సముద్రము 4. చిలీ

(లేదా)

బి) 1. సాంస్కృతిక పునరుజ్జీవనం ప్రారంభమైన దేశం 2. చైనా 3.గుడ్ హుప్ అగ్రము 4. నల్ల సముద్రము



SECTION - II (Marks - 10)

ఎ. క్రింది ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 2 = 10 మార్కులు**

బి. ప్రతిప్రశ్నకు రెండు మార్కులు

5. మానవతావాద ఆలోచనల్లోని ముఖ్యాంశాలు ఏమిటి?
6. ప్రాతినిధ్యం లేకుండా పన్నులు లేవు అన్ననినదాన్ని అమెరికా వలస రాష్ట్రాలు లేవనెత్తాయి. ఎందుకు?
7. ప్రజాస్వామ్యం పని చేయడంలొ అక్షరాస్యత, అందరికీ చదువు ఏల ముఖ్యమైనవి?
8. బాల్య వివాహాలను నివారించుటలొ ప్రభుత్వం ప్రజాసంఘాలు చేస్తున్న కృషిని ప్రశంసించండి.

9. క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబు రాయండి.

1450–1800 మధ్య కాలంలో

యూరప్‌లో ప్రచురితమైన పుస్తకాలు



ఎ. ఏశతాబ్దంలో పుస్తక ప్రచురణ శాతం ఎక్కువగా ఉంది?

బి. పుస్తకాల ప్రచురణ శాతం పెరుగుదలకు కారణం ఏమై ఉండవచ్చు.

SECTION - III (Marks - 4)

ఎ. క్రింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 4 × 1 = 4 మార్కులు

బి. ప్రతి ప్రశ్నకు ఒకమార్కు

10. P.I.L. ను విస్తరించుము.

11. పట్టణీకరణ అనగానేమి?

12. మహిళా అభ్యున్నతిలో వరకట్న నిషేధ చట్టం యొక్క పాత్రను ప్రశంసించండి.

13. క్రింద ఇవ్వబడిన పటాన్ని పరిశీలించి ప్రశ్నకు జవాబురాయండి.

ప్రశ్న: పశ్చిమ తీరంలోని రెండు దేశాల పేర్లు రాయండి.



SUMMATIVE ASSESSMENT - 3
MODEL QUESTION PAPER
SOCIAL STUDIES - PAPER - II
PART-B

Class : IX **Marks: 10**

సామర్థ్యాలు	విషయావగాహన	ఇ.చ.వ్యా.	స.నై.	స.ప్ర.ప్ర.	ప.నై.	ప్ర.సు.	మొత్తం
ప్రశ్న నం.	5,6,7,10,11& Part-B (1-16)	1	2,8	3	4,13& Part-B (17-18)	9,12& Part-B (19-20)	13& Part-B (20)
మార్కులు							
గ్రేడు							

సూచనలు:

ఎ) సరైన జవాబును బ్రాకెట్టునందు గుర్తించండి. **20×½ = 10 మార్కులు**

బి) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

సి) కొట్టివేతలు,దిద్దడం పరిగణనలోకి తీసుకోబడవు.

1. ఈక్రిందివానిలో లార్టిన్‌లూథర్‌కు సంబంధంలేని అంశం ( )

ఎ) 95సిద్ధాంతాలు బి) దేవునితో సంబంధానికి మతగురువు అవసరం లేదు

సి) ప్రొటస్టంట్ ఉద్యమ ప్రారంభకుడు డి) సొసైటీ ఆఫ్ జీసస్ స్థాపకుడు

2. ఈక్రింది వానిలో సార్వజనీన ఓటుహక్కును సూచించు పదం ( )

ఎ) ఎల్లే బి) జోల్వెరిన్ సి) సఫ్రేజ్ డి) సెర్ఫ్

3. "సోషల్ కాంటాక్ట్" గ్రంథ రచయిత ( )

ఎ) ఎరాస్మన్ బి) వోల్టేర్ సి) డిడిరాట్ డి) రూసో

4. ఈక్రింది వానిలో సరికాని జతను గుర్తించండి

ఎ) జేమ్స్‌వాట్ – ఆవిరియంత్రం బి) జాన్ మెక్ డమ్ – రోడ్లు

సి) సీమెన్స్ – డైనమో డి) స్టీఫెన్ సన్ – మరమగ్గం

5. జతపరచండి ( )

1. బాల్య వివాహాల నిషేధ చట్టం ఎ) 1961

2. వరకట్న నిషేద చట్టం బి)2005

3. గృహహింస నుండి మహిళల రక్షణ సి)2006

ఎ) 1–ఎ, 2–బి, 3–సి బి)1–సి, 2–బి, 3–ఎ సి) 1–సి, 2–ఎ, 3–బి డి) 1–బి, 2–ఎ, 3–సి

6. ఎవరి నాయకత్వంలో చిలి, పెరూ, అర్జంటీనాలు స్వాతంత్ర్యం పొందాయి. ( )

ఎ) సైమన్ బొలివర్ బి) శాన్ మార్టిన్ సి) చేగువేరా డి) జేమ్స్‌మన్రో

7. ఇంగ్లాడులో "లాంగ్ పార్లమెంటు" పరిపాలనా కాలం ( )

ఎ) 1640 – 60 బి) 1620 –40 సి) 1625 – 45 డి) 1610 – 30

8. ప్రార్థించే చేతులు అనేపేరుతో బొమ్మను గీసినదెవరు ( )

ఎ) మైఖెలెంజిలో బి) లియొనార్డోడావిన్సీ సి) అల్బ్రెక్ట్‌డ్యూరర్ డి) డోనటెల్లో

9. 'ఇనుము', బొగ్గు, వస్త్ర పరిశ్రమల ఆధారంగా బ్రిటన్ రూపొందించిన నాగరికతను ఆతరువాత ప్రపంచమంతా అనుకరించింది" అని ప్రశంసించిందెవరు? ( )

ఎ) జార్జెస్‌మిషలెట్ బి) ఫిషర్ సి) ఫ్రెడెరిక్ ఏంగెల్స్ డి) ఆర్నాల్డ్‌టోయిన్ బి

10. తప్పుగా ఉన్నదానిని గుర్తించండి. ( )

1. మధ్యప్రదేశ్ – మరియు
2. ఆంధ్రప్రదేశ్ – కోయ
3. ఒడిషా – సవర
4. జార్ఖండ్ – గోండ్

ఎ) 1 బి) 3 సి) 4 డి) 2

11. ఎ. ప్రజాస్వామ్యంలో ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వాలుంటాయి. ( )

బి. ప్రజాస్వామ్యంలో నియంతృత్వ ధోరణులు ఎక్కువగా ఉంటాయి.

ఎ) ఎ, బి రెండూ సత్యాలు బి) ఎ సత్యము, బిఅసత్యము

సి) ఎ అసత్యము, బిసత్యాలు డి) ఎ,బి రెండూ అసత్యాలు

12. బాల్యవివాహాల నిషేధ చట్టం చేయబడిన సంవత్సరం

ఎ) 2000 బి) 2001 సి) 2005 డి) 2006

13. రైల్వేస్లీపర్స్‌కు అవసరమైన కలప ఈప్రాంతంలో విరివిగా దొరుకుతుంది ( )

ఎ) హిమాలయాలు బి) పశ్చిమ కనుములు సి) తూర్పు కనుమలు డి) వింధ్య సాత్పూరా పర్వతాలు

14. ఉగ్రవాద దాడి జరిగినప్పుడు మీరు పాటించవలసినది ( )

ఎ) ప్రశాంతంగా, ఉద్రేకానికిలోను కాకుండా ఉండడం

బి) స్థానిక అత్యవసర అధికారుల సూచనలు పాటించడం

సి) వార్తలు, సూచనల కోసం రేడ్యియో వినడం, టీవీ చూడడం డి) పైవన్నీ

15. యంగ్ ఇటలీ స్థాపకుడు ( )

ఎ) నెపోలియన్ బి) బిస్మార్క్ సి) ముస్సోలిని డి) మాజిని

16. ప్రపంచ కర్మాగారంగా ఈదేశాన్ని పేర్కొంటారు. ( )

ఎ) రష్యా బి) చైనా సి) జపాన్ డి) ఇంగ్లాండ్

17. వెస్టిండీస్ దీవులను కనుగొన్న నావికుడు ( )

ఎ) కొలంబస్ బి) అమెరిగోవెస్‌పుస్సి సి) మాజిలాన్ డి) వాస్కోడిగామా

18. ట్రాఫిక్ పోలీసులు అడిగినప్పుడు చూపించడానికి ఇవ్వబడని ధృవపత్రం ( )

ఎ) డ్రైవింగ్‌లైసెన్స్ బి) కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్

సి) ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ డి) రేషన్‌కార్డు

19. క్రింది పటం ఏదేశానికి సంబంధించినది? ( )

ఎ) జర్మనీ

బి) ఇటలీ

సి) స్పెయిన్

డి) ఆస్ట్రియా

20. ప్రక్కన ఇవ్వబడిన లోగోదేనికి సంబంధించినది ( )

ఎ) ప్రపంచశాంతి

బి) పర్యావరణం

సి) మానవహక్కులు

డి) బాలకార్మికులు

SUMMATIVE ASSESSMENT - 3
MODEL QUESTION PAPER
SOCIAL STUDIES
PART-A&B

Class : VIII **Time: 2.45 Hrs.**

Marks: 60

PART-A

సూచన: ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడింది

SECTION - I (Marks - 32)

1) క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **$4 \times 8 = 32$ మార్కులు**

2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

1 "సముద్రయానం ద్వారా వ్యాపారాలలో ఆధిపత్యం సంపాదించడం కోసం పటాలు తయారు చేసేవాళ్ళు వీటిని ఆధారంగా చేసుకుని తర్వాత కాలంలో అట్లాసు అభివృద్ధి పరచపడింది."

అట్లాసు అభివృద్ధి చేయబడిన విధానాన్ని మరియు అది మనకు ఎలా ఉపయోగపడుతుందో వ్యాఖ్యానించండి.

(లేదా)

" కాగితపు నోట్లకుకూడా కొన్నిలోపాలు ఉన్నాయి. అది మురికి అవుతుంది. చిరిగిపోతుంది. దాంతో నోట్లకు ఖరీదైనప్పటికీ ప్లాస్టిక్‌ను ఉపయోగించాలన్న భావన ఏర్పడింది"

గత చారిత్రక అనుభవాలను పరిశీలించినప్పుడు డబ్బుకు వాడే పదార్థాల వల్ల దాని విలువ ప్రభావితం అవుతుందని భావిస్తున్నారా?" వ్యాఖ్యానించండి.

2. క్రింది పట్టికలోని అనంతపురముకు చెందిన నెలసరి ఉష్ణోగ్రతలను పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

పట్టిక 1 : అనంతపురము నెలసరి సగటు ఉష్ణోగ్రతలు

నెల	గరిష్ఠ °C	కనిష్ఠ °C
జనవరి	30	17
ఫిబ్రవరి	33	19
మార్చి	37	22
ఏప్రిల్	39	26
మే	39	26
జూన్	35	25
జులై	33	24
ఆగష్టు	33	24
సెప్టెంబరు	33	23
అక్టోబరు	32	23
నవంబరు	30	20
డిసెంబరు	29	18

ఎ. అనంతపురములో అత్యధిక సగటు కనిష్ట,గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైన నెలఏది?

బి. సంవత్సరంలో అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత, అతితక్కు కనిష్ట ఉష్ణోగ్రతకి మధ్యగల తేడా ఎంత?

సి. అనంతపురములో బాగా చలిగ ఉండే నెలలో నమోదైన కనిష్ట ఉష్ణోగ్రత ఎంత?

డి. అనంతపురములో గరిష్ట ఉష్ణోగ్రతలు 30°C కంటే ఎక్కువగా పదకొండు నెలలు నమోదైనాయి. కారణం ఏమిటి?

(లేదా)

కింద ఇవ్వబడిన పట్టికలోని ఆహారధాన్యాల ఉత్పత్తిని పరిశీలించి బార్ గ్రాఫ్‌ను గీయండి.

కాలం	ఉత్పత్తి
1961–1975	101
1976–1990	157
1991–2009	157

పట్టిక: భారతదేశంలో ఆహారధాన్యాల వార్షిక ఉత్పత్తి సంవత్సరానికి మిలియన్ టన్నులలో

3. మీరు ఒకకౌలుదారు. భూసంస్కరణ చట్టాల వల్ల మీకు భూమి లభించింది. అప్పుడు మీ అనుభవాలను గురించి రాయండి.

(లేదా)

మీకు ఇంకా ఏమైనా హక్కులు అవసరమని భావిస్తున్నారా? అవిఏమిటి? ఎందుకు?

4. మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

ఎ. 1. అండమాన్‌నికోబార్ దీవులు
2. గోదావరి నది
3. ముంబాయి
4. ఒరిస్సా

(లేదా)

బి. 1. హైద్రాబాద్
2. పశ్చిమబెంగాల్
3. కన్యాకుమారి
4. చైనా

SECTION - II (Marks - 10)

ఎ) క్రింది ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 4 = 20 మార్కులు**

బి) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

5. 'స్వదేశీ' అంటే మీరు ఏం అర్థం చేసుకున్నారు?

6. తప్పుగా ఉన్న వాక్యాలను సరైన వాస్తవాలతో తిరిగి రాయండి.

అ) జంతువుల శరీర భాగాలను కేవలం బట్టలకే ఉపయోగించేవారు.

ఆ) ఆహారంలో ప్రధాన భాగం కూరగాయలు.

ఇ) టండ్రాప్రాంత ప్రజల ఆదరణ పొందిన ఆటలకు వారి రోజువారీ జీవితాలతో సంబంధం ఉంది.

ఈ) బయటివాళ్లతో సంబంధాలు వాళ్ల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసింది.

7. విద్యావ్యాప్తికి ఆంధ్ర బహాసభ చేపట్టిన కార్యక్రమాలు ఏమిటి?

8. మీ ప్రాంతంలో ప్రదర్శించబడే కళారూపాలతో ఒకపట్టిక తయారు చేయండి.

9. మీగ్రామంలో పీడియస్ పథకం నిర్వహణపై జిల్లా కలెక్టర్‌కు ఒకలేఖ రాయండి.

SECTION - III (Marks - 4)

ఎ. క్రింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 5×4= 20 మార్కులు

బి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

10. భారతదేశంలోని ఆరు రుతువుల పేర్లు రాయండి.

11. గాంధీజీ చేపట్టిన ముఖ్యమైన ఉద్యమాలు రెండు రాయండి.

12. సంఘసంస్కర్తల్లో నీకు నచ్చిన గుణాలు ఏవి? అవి ఎందుకు నచ్చాయి?

13. కింద ఇవ్వబడిన ఆంధ్రప్రధేశ్ ఖనిజాలు పటం ఆధారంగా ఏఖనిజము లభించని రెండు జిల్లాలపేర్లు రాయండి.



SUMMATIVE ASSESSMENT - 3
MODEL QUESTION PAPER
SOCIAL STUDIES
PART-B

Class : VIII **Marks: 20**

సామర్థ్యాలు	విషయావగాహన	ఇ.చ.వ్యా.	స.నై.	స.ప్ర.ప్ర.	ప.నై.	ప్ర.సు.	మొత్తం
ప్రశ్న నం.	5,6,7,10,11& Part-B (1-16)	1	2,8	3	4,13& Part-B (17-18)	9,12& Part-B (19-20)	13& Part-B (20)
మార్కులు							
గ్రేడు							

సూచనలు:

ఎ) సరైన జవాబును బ్రాకెట్టునందు గుర్తించండి. **20×1 = 20 మార్కులు**

బి) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

సి) కొట్టివేతలు,దిద్దడం పరిగణనలోకి తీసుకోబడవు.

1. భౌతిక పటాలలో పీఠభూములను మరియు చిత్తడి భూములను ఈరంగుతో సూచిస్తారు ( )

   ఎ) లేతఊదా బి) పసుపు పచ్చ సి) లేత నీలం డి) ఆకుపచ్చ

2. కొన్ని నెలలపాటే వర్షాలుపడి, సంవత్సరమ్లో అధికభాగం పొడిగా, వెచ్చగా ఉండే ప్రాంతాలలో ఈరకమైన అడవులు పెరుగుతాయి. ( )

   ఎ) ముళ్ళ అడవులు బి) ఆకురాల్చే అడవులు

   సి) సముద్రతీరపు చిత్తడి అడవులు డి) సతత హరిత అడవులు

3. N.C.F.T. అనగా ( )

   ఎ) National Electronic Fund Transfer బి) National Emergency Fund Tranfer

   సి) National Electronic Financial Transaction డి) National Equity Fund Transfer

4. క్రింది వానిలో అవాస్తమైన వాక్యమేది? ( )

   ఎ) చాలా గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన డాక్టర్లు లేరు.

   బి) ప్రభుత్వ ఆసుపత్రులలో కంటే ప్రైవేటు ఆసుపత్రులలో ఎక్కువ సేవలు అందుబాటులో ఉన్నాయి.

   సి) ఆరోగ్యస్థితిని మెరుగుపరుచుకోవడంలో పోషకాహారం దోహదం చేస్తుంది.

   డి) డాక్టరును సంప్రదించకుండానే సొంతవైద్యం చేసుకుని రోగాలు తగ్గించుకోవచ్చు.

5. భారతదేశంలో అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన రాష్ట్రం ( )

   ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర సి) పశ్చిమబెంగాల్ డి) తమిళనాడు

6. ప్రస్తుత భారత రాష్ట్రపతి ఎవరు ( )

ఎ) అబ్దుల్‌కలాం బి) ప్రణబ్‌ముఖర్జీ సి) ప్రతిభాపాటిల్ డి) హమీద్‌అన్సారీ

7. ఎ. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చింది.

బి. 1942వ సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైనది. ( )

ఎ) ఎ,బి రెండూ సత్యాలు బి) ఎ సత్యము, బి అసత్యము

సి) ఎ అసత్యము, బి సత్యము డి) ఎ,బి రెండూ అసత్యాలు

8. బ్రహ్మసమాజ స్థాపకుడు ( )

ఎ) రాజారామ్‌మోహనరాయ్ బి) దయానంద సరస్వతి సి) రామకృష్ణపరమహంస డి) వివేకానంద

9. జతపరచండి ( )

1. 1946 ఎ) రాజ్యాంగం ఆమోదం

2. 1947 బి) రాజ్యాంగ సభకు ఎన్నికలు

3. 1949 సి) పాకిస్తాన్ ఏర్పాటు

ఎ) 1–ఎ, 2–ఎ, 3–సి బి) 1–సి, 2–బి, 3–ఎ సి) 1–సి, 2–ఎ, 3–బి డి) 1–బి, 2–సి, 3–ఎ

10. భారతదేశంలో మత చిహ్నాలను ప్రదర్శించకూడని, ప్రోత్సహించకూడని ప్రదేశాలు ( )

ఎ) పోలిసుస్టేషన్లు బి) ప్రభుత్వ పాఠశాలలు సి) ప్రభుత్వ కార్యాలయాలు డి) పైవన్నీ

11. పోలీసుస్టేషనులో కేసు నమోదుచేయడానికి వెళ్ళిన వెంటనే నమోదు చేయునది. ( )

ఎ) అడ్మిషన్ రికార్డ్ బి) టీ.సి సి) యఫ్ ఐ ఆర్ డి) కాండక్ట్ సర్టిఫికెట్

12. భారతదేశంలో సునామీ రావడానికి అవకాశంలేని పట్టణం. ( )

ఎ) ముంబాయి బి) చెన్నై సి) భోపాల్ డి) విశాఖపట్టణం

13. వేగంగా సంభవించే విపత్తుకానిది ( )

ఎ) భూకంపాలు బి) తుఫాను సి) అగ్నిప్రమాదాలు డి) కరువు

14. దిగువ ఉన్న వాక్యాలలో సరైనదది ఏది? ( )

ఎ) ప్రభుత్వం, ప్రజల మధ్య సంబంధాన్ని రాజ్యాంగమ్ నిర్ణయిస్తుంది.

బి) ప్రజాస్వామిక ప్రభుత్వాలకు సాధారణంగా ఒక రాజ్యాంగం ఉంటుంది.

సి) భారతదేశంలాంటి వైవిధ్యత గల దేశాలకు రాజ్యాంగం తయారు చేయటం చాలా కష్టం.

డి) పైవన్నీ

15. గద్యతిక్కనగా పేరుగాంచినవారు ( )

ఎ) కందుకూరి వీరేశలింగం బి) సావిత్రిబాయిపూలే

సి) గురజాడ అప్పారావు డి) రాజారామ్ మోహన్‌రాయ్

16. క్రికెట్ ఆటపుట్టిన దేశం ( )

ఎ) ఇంగ్లాండ్ బి) వెస్టిండీస్ సి) ఆస్ట్రేలియా డి) ఇండియా

17. భారతదేశంలో ఢిల్లీ, కలకత్తా, గాంధీనగర్ మరియు హైదరాబాదులలో ఏనగరం ఉత్తరదిక్కులో ఉంది? ( )

ఎ) ఢిల్లీ బి) కలకత్తా సి) గాంధీనగర్ డి) హైదరాబాదు

18. ఈక్రింది వానిలో సముద్ర తీరంలో లేని పట్టణం ( )

ఎ) మచిలీపట్టణం బి) నాగపట్నం సి) విజయవాడ డి) కాకినాడ

19. 'వినరా భారతవీరకుమార విజయం మనదేరా' – ' తందానతాన' అన్నది మనదేశంలోని ఈసాంస్కృతిక, కళకు సంబంధించినది. ( )

ఎ) తోలుబొమ్మలాట బి) బుర్రకథ సి) హరికథ డి) థింసా

20. మనరాష్ట్రంలో అభివృద్ధికాబడిన, పురాణాలకు సంబంధించిన కథాంశాలతో కూడన ఒక నృత్య నాటకం ( )

ఎ) భరతనాట్యం బి) కథాకళి సి) కూచిపూడి డి) భాంగ్రా

SUMMATIVE ASSESSMENT - 3
MODEL QUESTION PAPER
SOCIAL STUDIES
PART-A&B

Class : VII **Time: 2.00 Hrs.**

Marks: 60

PART-A
SECTION - I (Marks - 4 × 8 = 32)

క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు వ్రాయండి

1. క్రిందిపేరాను చదివి వ్యాఖ్యానించండి.

భూగర్భ జలాలున్న ప్రాంతంలో భూమి యజమాని ఎక్కువ నీటిని వాడుకొని, పక్కవారికి నీరు మిగలకుండా చేస్తున్నాడు. లోతైన గొట్టపుబావులను తవ్వి నీటిని మొత్తాన్నిలాగి, నీటిమట్టం పడిపోయేటట్లు చేయడంవల్ల సమీపంలోని బావులు ఎండి పోతున్నాయి. కాబట్టి భూగర్భ జలాలను అందరూ సమానంగా పొదుపుగా వాడక పోతేచాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది.

" మీప్రాంతంలో భూగర్భ జలాలను తిరిగి నింపడానికి గల మార్గాలపై వ్యాఖ్యానించండి".

(లేదా)

మధ్యాహ్నభోజన పథకం వల్ల పాఠశాలల్లోని ఎగువ, దిగువకులాల పిల్లలు పాఠశాలలో కలిసి భోజనం చేయడం వల్ల కులదురభిమానం తగ్గింది.

" మధ్యాహ్నభోజన పథకం వల్ల విద్యార్థులకు కలుగుతున్నా ప్రయోజనాలపై వ్యాఖ్యానించండి?

2. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

నైజీరియా అడవుల విస్తరణ

సం.	అడవుల రకాలు	ఉనికి	చెట్లు/ఉత్పత్తుల
1.	సుందరవనాలు	నైజీరియా దక్షిణతీర ప్రాంతం	సుందరి చెట్లు గట్టికలపనిస్తాయి
2.	భూమధ్యరేఖా ప్రాంతపు అడవులు	నైజీరియా దక్షిణ తీరంలో ఉప్పునీరు, బురద ప్రాంతాలు చివరినుండి మొదలవుతున్నాయి.	మహాగని, ఎబోని, రబ్బర్, సాపిలి, ఆఫ్రికవాల్‌నట్ ఆయిల్‌పామ్
3.	సవన్నాగడ్డి భూములు	మధ్యనైజీరియా	ఆకాషియా,బోబాబ్

1. సుందరవనాలు నైజీరియాలోని ఏప్రాంతంలో పెరుగుతున్నాయి? వాటినుంచి లభించే ఉత్పత్తులు ఏవి?
2. భూమధ్యరేఖాప్రాంతంపు అడవులలోని ముఖ్య ఉత్పత్తులేవి?
3. ఆకాషియా, బోబామ్ చెట్ల ఏరకమైన అడవుల్లో పెరుగుతాయి?
4. ఉత్తర నైజీరియాలో అడవులు అతిస్వల్పంగా ఉండడానికి కారణాలు ఏమిటి?

(లేదా)

సం.	సంఘసంస్కర్త కవిపేర్లు	జన్మస్థలం/నివసించినకాలం	సంబంధించిన రచనలు
1.	అన్నమయ్య	19వశతాబ్ధం తాళ్లపాక	32 వేలసంకీర్తనలు
2.	కంచెర్లగోపన/రామదాసు	17వశతాబ్ధం నేలకొండపల్లి	దాశరధిశతకం రామదాసు కీర్తనలు
3.	తులసీదాస్.	15వశతాబ్ధం రాజ్‌పూర్	శ్రీరామచరిత మానస్
4.	కబీర్‌దాస్	15,16వ శతాబ్ధాల మధ్యకాలంలో కాశీలో జన్మించదు	సాఖీలు, దోహాలు, గురుగ్రంధ్ సాహెబ్. పంచవాణి

1. కబీర్‌దాస్‌కి సంబందించిన కొన్ని రచనలు వ్రాయండి
2. అన్నమయ్య ఏదేవుని సంకీర్తనలు ఎక్కువగా వ్రాశాడు
3. 15వ శతాబ్ధానికి చెందిన యిద్ధరు సంఘసంస్కర్తలు/ కవులపేర్లు వ్రాయండి
4. గోపన్న జన్మస్థలం ఏది?

3. బీభత్సం సృష్టించే వరదలను గురించి వివరిస్తారా?
అవి ఏవిధంగా సహజసిద్ధమయ్యాయి? ఏవిధంగా మానవుల తప్పిదం వల్ల వస్తున్నాయి?

(లేదా)

ప్రాచీన కాలంలో స్త్రీలకు పరిపాలన ఎందుకు కష్టతరంగా వుండేది? యిదినేటికి ఎలా భిన్నమైనది ఎట్లు?

4. భారత్‌దేశ పటంలో క్రింది ప్రాంతాలను గుర్తించండి?
(ఎ) ఢిల్లి (బి) బంగాళాఖాతం (సి) హిమాలయాపర్వతాలు (డి) ఆంధ్రప్రదేశ్

(లేదా)

యూరప్ పటంలో క్రింది ప్రాంతాలను గుర్తించండి?
(ఎ) ఇంగ్లాడ్ (బి) మధ్యదరా సముద్రం (సి) ఫ్రాన్స్ (డి) ఆల్ప్ పర్వతాలు

SECTION - II (Marks - 5 × 4 = 20)

క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు వ్రాయండి

5. ప్రజలకు పటాలు ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో

6. బానిసల వర్తకంలో ఎవరు లబ్ధిపొందారు? అమెరికా వారికి బానిసలు ఎందుకు అవసరమయ్యారు?

7. ప్రస్తుతం మనదేశంలో ద్విసభావిధానాన్ని కలియున్న రాష్ట్రాలేవి?

క్రింది పట్టికను పరిశీలించి, జవాబులు వ్రాయండి

8.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాసన సభలో 294 మంది సభ్యులున్నారు. ఒక్కొక్క నియోజక వర్గం నుండి ఒక్కొక్కరు ఎన్నికవుతారు. మొత్తం 294 నియోజకవర్గాలున్నాయి. ఒక్కొక్క నియోజక వర్గంలో 1170,000 మంది ఓటర్లున్నారు. 18 సంవత్సరాలు నిండిన స్త్రీపురుషులందరికీ ఓటుహక్కు లభిస్తుంది.	
1. ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని సభ్యుల సంఖ్య 2. ఎన్నిసంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులందరికీ ఓటుహక్కు లభిస్తుంది.	

9. అంతర్జాతీయ వ్యాపారంలో జలమార్గాల ప్రాధాన్యాన్ని ప్రశంసించండి?

SECTION - III (Marks - 4 × 2 = 8)

క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు వ్రాయండి

10. మత్యకారుల 'టూల్‌కిట్'లో ఏమేమివుంటాయి?

11. ప్రసక్తి అనగానేమి?

12. ఫ్రాన్స్‌కు మూడుమైపులా సముద్రాలు వున్నందు వల్ల కలిగే ఏవైనా రెండు ప్రయోజనాలను ప్రశంసించండి?

13. 66 పేజి ఆఫ్రికా మ్యాప్‌లో మకరరేఖ, కర్కటరేఖ భూమధ్యరేఖలను చూపించాలి/

1) ఆఫ్రికాను రెండు సమభాగాలు చేస్తున్న అక్షాంశం ఏది?

2) దక్షిణ భాగంగుండా ప్రయణిస్తున్న అక్షాంశం ఏది?

PART-B

Class : VII **20 × 1 = 20 M**

క్రింది ప్రశ్నలకు సరైన సమాధానం ఎన్నుకొని, బ్రాకెట్లలో సూచించండి

1. భూమి మీద ఎత్తును ఎక్కడనుండి కొలుస్తారు ( )
   (ఎ) సముద్రమట్టం (బి) మైదానం (సి) పీఠభూమి (డి) లోయలు

2. వివిధ రూపాలలో గాలిలోని తేమ భూమిమీద పడడాన్ని – అందురు ( )
   (ఎ) భాష్పిభవనం (బి) అవపాతం (సి) అర్ధ్రత (డి) ఉష్ణోగ్రత

3. పగుళ్లుసన్నని రంధ్రాలు ఉంది, నీటితోకూడి ఉన్న రాతిపొరను ..... అందురు ( )
   (ఎ) కఠినమైన రాతి పొర (బి) జలస్తరం (సి) మృదువైన రాతిపొర (డి) భూగర్భజలం

4. పోటుపాటు అనగా
   (ఎ) సముద్ర ఉపరితలపునాటి మట్టం హెచ్చుతగ్గులు ( )
   (బి) సముద్రజలం ఒకప్రాంతం నుండి మరోప్రాంతానికి ప్రవహించడం
   (సి) సముద్రంలో ప్రతిదినం నీటి మట్టం లయబద్ధంగా పెరగడం, తగ్గడం (డి) ఏవీకావు

5. యూరప్ మరియు ఆఫ్రికా ఖండాలకు మధ్య ఉన్న సముద్రం ( )
   (ఎ) మధ్యధరా (బి) నల్లసముద్రం (సి) అట్లాంటిక్ సముద్రం (డి) ఉత్తరసముద్రం

6. విక్టోరియా సరస్సు ఏబందంలో వుంది ( )
   (ఎ) ఆసియా (బి) ఆఫ్రికా (సి) ఆస్ట్రేలియా (డి) అంటార్కిటికా

7. 'ఇక్కత్ టై అండ్‌డై' చీరలుపై ఏప్రాంతానికి మొట్టమొదటి పేటెంట్‌రైట్ లభించింది. ( )
   (ఎ) ధర్మవరం (బి) కంచి (సి) పోచంపల్లి (డి) కోయంబత్తూరు

8. జేమ్స్‌వాట్ ఆవిష్కరణ ( )
   (ఎ) టీ.వి (బి) విమానం (సి) కంప్యూటర్ (డి) ఆవిరియంత్రం

9. కాగితం ఎన్ని దశలలో తయారు అవుతుంది ( )
   (ఎ) 3 దశలు (బి) 4 దశలు (సి) 2 దశలు (డి) 5 దశలు

10. ..... దేశపు జీవనాడులని అందురు. ( )
    (ఎ) రవాణామార్గాలు (బి) వ్యవసాయం (సి) పరిశ్రమలు (డి) సినిమాలు

11. హిరణ్యగర్భ అనగా ( )
    (ఎ) సంస్కారవిధి (బి) పండుగ (సి) జాతర (డి) ఏవీకావు

12. 'కితాబ్ ఆల్ హింద్' అనే అరబిక్ గ్రంథం రచయిత ( )
    (ఎ) జహంగీర్ (బి) ఆల్‌బిరూనీ (సి) గజనీ (డి) దారాఘుకో

13. గంగైకొండ చోళాపుర నిర్మత ( )

(ఎ) మొదటి రాజేంద్రుడు (బి) విజయాలయుడు (సి) రాజరాజు (డి) ఎవరూకాదు

14. క్రీఢాభిరామం' రచయిత ( )

(ఎ) వల్లభరాముడు (బి) ఏకామ్రనాధుడు (సి) ప్రతాపరుద్రుడు (డి) ఎవరూకాదు

15. విజయనగర సామ్రాజ్య చక్రవత్తులలో గొప్పవాడు ( )

(ఎ) తిరుమలరాయులు (బి) రామరాయలు (సి) శ్రీకృష్ణదేవరాయలు (డి) బుక్కరాయలు

16. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు ( )

(ఎ) బాబర్ (బి) హుమయూన్ (సి) అక్బర్ (డి) జహంగీర్

17. 120 పేజ్ పటం– 2

క్రింది పటంలో చోళులు భారత్ దేశంలో ఏప్రాంతాన్ని పరిపాలించారు. ( )

(ఎ) ఉత్తరభారతదేశం (బి) పంజాబ్ (సి) దక్షిణభారతదేశం (డి) జమ్ముకాశ్మీర్

18. '47' పేజ్ మ్యాప్ – 4

పశ్చిమ పవనాలు ఏఖండంవైపు వీస్తున్నాయి? ( )

(ఎ) యూరప్ (బి) ఆసియా (సి) దక్షిణఅమెరికా (డి) ఆస్ట్రేలియా

19. భారతదేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలను పూనేలో స్థాపించిన ప్రశంసార్హురాలైన మహిళ ( )

(ఎ) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ (బి) కస్తూర్బాగాంధీ (సి) సావిత్రిబాయ్‌పూలే (డి) సరోజినీదేవి

20. భారతదేశంలో అద్భుతమైన కట్టడాల నిర్మాణం చేయించిన క్రింది ఏమొఘలచక్రవర్తి సేవలను మనం ప్రశంసించవచ్చు ( )

(ఎ) గజనీ (బి) బాబర్ (సి) షాజహాన్ (డి) షేర్షా

SUMMATIVE ASSESSMENT - 3
MODEL QUESTION PAPER
SOCIAL STUDIES
PART-A&B

Class : VI **Time: 2.00 Hrs.**

Marks: 60

PART-A

SECTION - I (Marks - 4 × 8 = 32)

1. ఈక్రింది పేరాను చదివి ప్రశ్నకు సమాధానం రాయండి.

ఆది మానవులు చిన్నసమూహాలుగా ఏర్పడి సంచార జీవనాన్ని గడిపేవారని తెలుసుకున్నాము. అప్పుడా స్త్రీపురుషులు కలిసిమెలసి వేటడి ఆహారాన్ని సంపాదించుకునేవారు. ఆహారాన్వేషణలో స్త్రీలు, పిల్లలు, పురుషులు చాలా ఉత్సాహంగా పాల్గొనేవారు. పెద్ద జంతువులను వేటాడుటకు కొన్నీ రోజులు ప్రణాళిక ద్వారా పురుషులు నిర్వహించేవారు.

ప్రశ్న: ఆదిమానవుల కుటుంబ వ్యవస్థనుంచి మనం గ్రహించ వలసిన దేమిటి?

(లేదా)

ఆదిమానవుల ఆహారాన్వేషణలో వారికుటుంబ పాత్ర ఏమిటి?

2. పేజీనెంబర్ 143లోగల గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి,

ఎ. బాలికల మరుగుదొడ్ల సంఖ్య పెరుగుదలలో నీవు గమనించిన మార్పులేమిటి?

బి. పాఠశాలల్లో బాలికల మరుగుదొడ్లు సౌకర్యం కల్పించుటకు ఏమిచేస్తే బాగుంటుందో సూచించండి.?

3. స్వయం సహాయక బృందాల ద్వారా రైతులు ఏవిధంగా లాభం పొందుతున్నారని మీరూ భావిస్తున్నారు?

(లేదా)

రైతుబజార్లు రైతులకు ప్రస్తుతం ఏవిధంగా ఉపకరిస్తున్నాయి?

4. మీకివ్వబడిన ఆంధ్రప్రదేశ్ పటం నందు క్రింది వానిని గుర్తించుము.

ఎ) 1. సకలంచెరువు గ్రామం గలజిల్లా 2. కృష్ణానది 3. తూర్పుకనుమలు 4, విశాఖపట్నం

(లేదా)

బి) 1. పెనమకూరు గ్రామం గలజిల్లా 2. గోదావరినది 3. బంగాళాఖాతం 4, తిరుపతి

SECTION - II (Marks - 5 × 4 = 20)

5. అక్షాంశాలు, రేఖాంశాల ఉపయోగాలేవి?

6. గోండ్‌జాతిలో ఉన్న ప్రభుత్వానికి, ఆధునిక ప్రజాస్వామ్యానికి మధ్యగల బేధాలేవి?

7. మహ్మద్ ప్రవక్త ప్రవచనాలలో తెలిపే అంశాలు ఏవి?

8. క్రింది పట్టికను పరిశీలించి ప్రశ్నకు సమాధానం రాయండి.

(139వ పేజిలోని పట్టిక (6సంవత్సరాలలోపు బాలబాలికలు) అచ్చువేయండి?

ప్ర. ఆంధ్రప్రదేశలో 6సంవత్సరాలలోపు బాలికల సంఖ్యలో ఏవిధమైన మర్పులు గమనించారు? అందుకు గల కారణాలేవి.

9. బలం ద్వారా గెలవటం కంటే ధమ్మ (ధర్మం) ద్వారా గెలవడం మేలు అన్నఅశోకుని వ్యక్తిత్వాన్ని మీరెలా ప్రశ్నంశిస్తారు.

SECTION - III (Marks - 4 × 2 = 8)

10. పెనమకూరు గ్రామప్రజల ముఖ్యమైన వృత్తులేవి?

11. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ బౌద్ధస్తూపాలను పేర్కొనండి.

12. కుటుంబ సంరక్షణలో స్త్రీలు ప్రధానమైన పాత్రను పోషిస్తున్నారు అన్నదాన్ని నీవెలా సమర్థిస్తారుఏ!

(111వ పేజీలోని ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లు అచ్చువేయండి)

ప్ర: కర్నాటక సరిహద్దు కల్గిన రాయలసీమ జిల్లాలేవి?

PART-B

Class : VI **Marks: 20**

1. _____ ఈ చిహ్నం దేనిని తెలియజేస్తుంది ( )
   ఎ) మట్టిరోడ్డు బి) తారురోడ్డు సి) వంతెన డి) రైలుమార్గం

2. ఉత్తర, దక్షిణ ధృవాలను కలుపుతూ కీయబడిన ఊహారేఖను ఇలాపిలుస్తారు ( )
   ఎ) అక్షం బి) కక్ష్య సి) అక్షాంశం డి) భూమధ్యరేఖ

3. ఆది మానవులు అడవింలోని జంతువులు, వృక్షాలపట్ల ఏభావన కలిగిఉన్నారు. ( )
   ఎ) నాగావళి బి) కృష్ణా సి) గోదావరి డి) తుంగభద్ర

4. బైసన్ కొండలు ఏనదీ పరివాహక ప్రాంతంలో కలవు? ( )
   ఎ) నాగావళి బి) కృష్ణా సి) గోదావరి డి) తుంగభద్ర

5. ఒప్పంద వ్యవసాయాన్ని రైతులు ఎందుకు స్వాగతిస్తున్నారు ( )
   ఎ) పెట్టుబడి కంపెనీలు పెట్టడం బి) ఉత్పత్తిలో నాణ్యత పెరగటం
   సి) నష్టాన్ని తగ్గించు కోవటం డి) పైవన్నీ

6. రైతు బజార్లలో ధరలు నిర్ణయించేది ( )
   ఎ) రైతులు బి) ఉద్యోగులు సి) రైతులు, ఉద్యోగుల కమిటి డి) వినియోగదారులు

7. కనీస మద్దతు ధరను ఎవరు ప్రకటిస్తారు. ( )
   ఎ) కేంద్ర వ్యవసాయరేఖ బి) భారత ఆహార సంస్థ సి) రాష్ట్రప్రభుత్వం డి) ఎవరూకాదు.

8. హైమన్ డార్ఫ్ 'పట్లా' అనగా ( )
   ఎ) కుటుంబపెద్ద బి) గ్రామపెద్ద సి) కులపెద్ద డి) భూస్వామి

9. మహాజన పదాలలో బలమైన రాజ్యం ( )
   ఎ) అవంతి బి) కౌశాంబి సి) ఉజ్జయిని డి) మగధ

10. ఇక్ష్వాకుల రాజధాని ( )
    ఎ) విజయపురి బి) ప్రతిష్టానపురం సి) రాజమహేంద్రవరం డి) విజయనగరం

11. భారతదేశంలో ఒక ఎన్నికకు మరొక ఎన్నికకుమధ్యకాల పరిమితి ( )
    ఎ) 4 సంవత్సరాలు బి) 5 సంవత్సరాలు సి) 6 సంవత్సరాలు డి) కాలపరిమితిలేదు

12. గ్రామ పంచాయితీ సభ్యుల సంఖ్యను దేని ఆధారంగా నిర్ణయిస్తారు ( )
    ఎ) వైశాల్యం బి) జనాభా సి) అక్షరాస్యత డి) అభివృద్ధి

13. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి పురపాలక సంఘం ( )
    ఎ) నర్సాపురం బి) భీమునిపట్నం సి) పాలకొల్లు డి) అనకాపల్లి

14. భారతదేశపటం అచ్చువేయండి. ( )

ధార్ ఎడారిగల రాష్ట్రం

ఎ) రాజస్థాన్ బి) గుజరాత్ సి) మహారాష్ట్ర డి) మధ్యప్రదేశ్

15. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రతివేయి మంది పురుషులకు స్త్రీలసంఖ్య ( )

ఎ) 972 బి) 975 సి) 1048 డి) 992

16. "ఆదికావ్యం"గా పిలువబడ గ్రంథం. ( )

ఎ) మహాభారతం బి) రామాయణం సి) భగవద్గీత డి) పైవేవీకాదు

17. కనగనహళ్ళి ఈరాష్ట్రంలో కలదు ( )

ఎ) తమిళనాడు బి) కేరళ సి) కర్నాటక్ డి) తెలంగాణా

18. అశోకుడు తనశాసనాలలో ఉపయోగించిన లిపి ( )

ఎ) దేవనాగరి బి) బ్రాహ్మి సి) ప్రహ్లవి డి) పాళీ

19. ఆంధ్రప్రదశ్ శాసన సభ స్పీకర్ ( )

ఎ) శ్రీయన్ చినరాజప్ప బి) శ్రీవై రామకృష్ణుడు

సి) శ్రీకేయల్ కృష్ణమూర్తి డి) శ్రీకే శివప్రసాదరావు

20. నలందా విశ్వవిద్యాలయాన్ని హుయాన్‌త్సాంగ్ ఎందుకు ప్రశంసించాడంట? ( )

ఎ) ఇక్కడి ఉపాధ్యాయులు అత్యంత సమర్థులు

బి) బుద్ధునిబోధనలను చిత్తశుద్ధితో అనుసరించడం

సి) కఠినమైన నియమాలు విధిగా పాటించడం

డి) పైవన్నీ